మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి
ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు
పల్నాడు | బాపట్ల | ప్రకాశం
మంగళవారం 26 మే 2026 పేజీలు 16



# పారిశ్రామిక ప్రగతే రాష్ట్ర అభివృద్ధికి బాట

## ప్రతిపాటి

- పారిశ్రామిక ప్రగతే రాష్ట్ర అభివృద్ధికి బాట : ప్రతిపాటి
- యడ్లపాడు స్పైసెస్ పార్క్, ఎం.ఎస్.ఎం.ఈ పార్కులను వేగంగా అభివృద్ధి చేస్తాం : ఎంపీ లావు
- ఎం.ఎస్.ఎం.ఈ గ్రోత్ సమ్మిట్ -2026లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా వర్చువల్ గా జరిగిన యడ్లపాడు శ్రీ అగ్ని ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ శంకుస్థాపన.
- కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

**యడ్లపాడు మే 25 మనసులో మాట :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎం.ఎస్.ఎం.ఈ పార్కుల ఏర్పాటులో నియోజకవర్గంలోనే తొలి ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ యడ్లపాడులో అందుబాటులోకి రావడం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వరమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన స్థానిక ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వర్చువల్ గా నిర్వహింపబడిన యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయవాడ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కళా వేదికలో జరిగిన ఎం.ఎస్.ఎం.ఈ గ్రోత్ సమ్మిట్ 2026లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడినుంచే నేరుగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుకానున్న పలు ఎం.ఎస్.ఎం.ఈ పార్కులకు శంకుస్థాపన చేశారు. సీఎం ప్రసంగం అనంతరం ఎమ్మెల్యే, ఎంపీలు కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

**చంద్రబాబు, లోకేశ్ లే మూల స్తంభాలు**

రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు కీలకంగా వ్యవహరిస్తున్నారని, ఏపీ పారిశ్రామిక ప్రగతికి వారిరువురూ మూలస్తంభాల్లా నిలిచారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతితోనే రాష్ట్రం వేగవంతమైన. సుస్థిర అభివృద్ధి సాధిస్తుందన్నారు. గత పాలకులు తమ స్వార్ధ ప్రయోజనాలకోసం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిని పతనావస్థకు చేర్చారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రాష్ట పారిశ్రామిక రంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. నూతన ఆలోచనలు..వేగవంతమైన అనుమతులు.. సరళతర పాలసీలతో పెట్టుబడి దారుల్ని విశేషంగా

..మిగతా 2లో



# గో వధ జరగరాదు

**గుంటూరు, మే 25( మనసులో మాట) :**

జంతు వధ నిషేధిత చట్టం కింద గో వధ జరగరాదనిజిల్లా కలెక్టర్ సి.యం. సాయి కాంత్ వర్మ అన్నారు. గో వధ నిషేధం మరియు జంతు వధ నివారణ చట్టం క్రింద బక్రీద్ రోజున గో వధ, ఇతర అనధికార జంతువుల వధపై జిల్లా కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అధీకృత స్థలంలో మినహా బయట ఎక్కడ జంతు వధ జరగరాదని చెప్పారు. గోవులను వధించరాదని, అధికారికంగా ధృవీకరించిన గొర్రెలు, మేకలను మాత్రమే వధింపుటకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. అధికారికంగా గుర్తించి ధృవీకరణ జరిగిన జంతు వధ ప్రదేశాలలో మాత్రమే అనుమతించిన జంతువుల వధకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత శాఖల పర్యవేక్షణకు ఆదేశాలు జారీ చేశారు. ధృవీకరణ జరిగిన జంతు వధ ప్రదేశాలలో పర్యావరణ అనుమతుల మేరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.

పోలీస్ శాఖ స్పష్టమైన పర్యవేక్షణ చేయాలని, కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని ఆదేశించారు. మున్సిపాలిటీల పరిధిలో ఉన్న అధీకృత జంతు వధ శాలలను గుర్తించాలని, తాత్కాలిక జంతు వధ శాలలకు దరఖాస్తు చేసిన వారికి నిబంధనలు మేరకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. తాత్కాలిక జంతు

..మిగతా 2లో



## నాగార్జునసాగర్ కుడి కాల్వ నుండి దిగువకు తాగునీరు విడుదల

రెండు గేట్లు ద్వారా కొన్ని రోజుల పాటు నీరు విడుదల కొనసాగుతుంది

3

# అయ్యవారిపల్లె దగ్గర ఎం ఎస్ ఎం ఈ పార్కుకు శంకుస్థాపన

- వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- భవిష్యత్తులో ఈ ప్రాంతం పారిశ్రామిక నగరంగా మారడం ఖాయం - ఎమ్మెల్యే
- భారీసంఖ్యలో పాల్గొన్న పరిసర గ్రామాల ప్రజలు




**కందుకూరు మే 25(మనసులోమాట):**

కందుకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా, వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లె దగ్గర సుమారు 100 ఎకరాలలో ఏర్పాటు కాబోతున్న ఎం ఎస్ ఎం పార్కుకు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించగా సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, వలేటివారిపాలెం మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వేడుకలో పాలుపంచుకున్నారు.

..మిగతా 6లో

# పారిశ్రామిక ప్రగతే రాష్ట్ర అభివృద్ధికి బాట

**(మొదటి పేజీ తరువాయి)**

ఆకర్షించేలా ఏపీ ఇండస్ట్రియల్ పాలసీలను రూపొందించారన్నారు. నియోజకవర్గానికో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్, ఇంటికో పారిశ్రామిక వేత్త లక్ష్యసాధనలో ముఖ్యమంత్రి నేడు తొలి విజయం సాధించారని ప్రత్తిపాటి ప్రశంసించారు.

**ఉపాధి కల్పనలో స్థానిక యువతకే తొలి ప్రాధాన్యత.**

కొత్తగా ఏర్పాటు కానున్న యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్కు ద్వారా లభించే ఉపాధిలో స్థానిక యువతకే తొలిప ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అధికారుల్ని కోరారు. పార్క్ లో ఏర్పాటయ్యే పరిశ్రమల యాజమాన్యాలకు ఈ విషయం స్పష్టంగా తెలియచేయాలన్నారు. 2017లోనే ఈ పార్క్ ఏర్పాటుకు బీజం పడిందన్న ప్రత్తిపాటి. తాను మంత్రిగా ఉన్నప్పుడే భూ కేటాయింపులు పూర్తయ్యాయన్నారు. అటవీశాఖ, కేంద్ర ప్రభుత్వ అనుమతులు, క్లియరెన్సుల్లో జరిగిన జాప్యంతో పార్క్ ఏర్పాటుకు ఇంత సమయం పట్టిందన్నారు. యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ లో స్పేస్, డిఫెన్స్, ఫుడ్, ఆయుర్వేద విభాగాలకు చెందిన యూనిట్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. నిరుద్యోగ యువత ఉపాధికోసం ఎదురు చూడకుండా, తమలాంటి వారికే ఉపాధి కల్పించే ఆలోచన చేయాలని, ఈ తరహా పార్కుల్లో ప్రత్యేక యూనిట్ల ఏర్పాటుపై ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, బ్యాంకుల రుణాలతో మంచి పట్టుదల కలిగిన యువత తమ కలలను, లక్ష్యాలను సాకారం చేసుకోవచ్చన్నారు.

**విద్యాభ్యాసం ఒకెత్తు అయితే.. ఉద్యోగాలు పొందడం మరో ఎత్తు : ఎంపీ లావు**

తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించడానికి ఎంత కష్టపడతారో... వారికి సరైన ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం.. నాయకులు అంతే కష్టపడతారని, విద్యాభ్యాసం పూర్తిచేయడం ఒకెత్తు అయితే, ఉద్యోగాలు పొందడం మరో ఎత్తని నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు అభిప్రాయపడ్డారు. యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని, అది జరగాలంటే పరిశ్రమలు రావాలని, సరైన మౌలిక వసతులు, మంచి అనుకూల వాతావరణం ఉంటేనే ఇండస్ట్రీలు వస్తాయన్నారు. యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ లాంటివి నియోజకవర్గానికొకటి చొప్పున ఏర్పాటు కానున్నాయన్నారు. చిలకలూరిపేటలో ప్రధానంగా ఉన్న ఇండస్ట్రీ టెక్స్ టైల్స్ విభాగమని, జిన్నింగ్..స్పిన్నింగ్ విభాగాల ద్వారా దాదాపు రూ.5వేల కోట్ల వ్యాపారం జరుగుతోందన్నారు. దాదాపు 35 వేల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. ఈ వ్యాపారం ఒక్కటే సరిపోదనే యడ్లపాడులో గతంలో స్పైసెస్ పార్క్, ఇప్పుడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మంచి విశాలమైన, సౌకర్యవంతమైన రోడ్లు ఉండటం, ఈ పారిశ్రామిక పార్కుల వేగవంతమైన అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.





**ప్రతి మండలంలో 4, 5 ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు.**

ఇటీవలే యడ్లపాడు మండలంలో మునగ క్లస్టర్ ఏర్పాటు చేశామని, అదే విధంగా రైతుల ఉత్పత్తులకు అనువైన 4, 5 ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ప్రతి మండలంలో ఏర్పాటు చేయబోతున్నట్టు ఎంపీ చెప్పారు. చిలకలూరిపేట పట్టణంలో కార్పెంటర్ క్లస్టర్ ఒకటి ఏర్పాటు చేయాలని కోరారని, దానిపై కూడా దృష్టి పెట్టినట్టు లావు తెలిపారు. ఈ క్లస్టర్ల నిర్వహణ బాధ్యతల్ని స్వయం సహాయ సంఘాల సభ్యులకే అప్పగిస్తామని స్పష్టంచేశారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఈ పార్కుల్లో తమ యూనిట్లు ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీ అగ్ని ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ప్రమోటర్ డా. ఏ.బి. యస్. శాస్త్రి, ఆర్డీవో బాలకృష్ణ, జిల్లా ఎం.ఎస్.ఎం.ఈ మేనేజర్ సురేష్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, కాకతీయ సేవ సమితి అధ్యక్షులు కుర్రా రత్తయ్య, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ మద్దినేని సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, శిలార్, భాస్కర్, ఎమ్మార్వో అనురాధ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణలో ఇరువర్గాలపై
# కేసు నమోదు

**కొల్లూరు మే 25(మనసులో మాట):**

కొల్లూరు పోలీస్ స్టేషన్ లో జరిగిన ఘర్షణలో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు వేమూరు సీఐ వీరాంజనేయులు తెలిపారు. సోమవారం సిఐ మాట్లాడుతూ ఘర్షణలో ఒక వర్గానికి చెందిన కొండూరు రవీంద్ర ఆలియాస్ డానియల్, కొండూరు అశోక్, గొడవర్తి తేజ,దున్న చింతయ్య,చొప్పర చింతయ్య,చొప్పర మధుబాబు, కొమ్మూరి రవీంద్రబాబు ఆలియాస్ రవీంద్ర,చొప్పర వంశీ,కనపాల బాబురావు, పాలపర్తి కిరణ్ కుమార్

అనే పదిమంది పై, రెండో వర్గానికి చెందిన ఉప్పు జానకి రామయ్య, రాము బాల శివ గంగాధర్ అలియాస్ బాలు,రాము శివన్నారాయణ,

రాము వెంకటలక్ష్మి, మిరియాల జయ రావు, సోమరౌతు హరి కృష్ణ సుందర లక్ష్మీనారాయణ అలియాస్ హరి, ఈమని సుధాకర్,



కొక్కిలిగడ్డ అఖిల్, సనకా శివ నాగ గోపయ్య అలియాస్ శివయ్య , సనకా జై నరేష్ అలియాస్

నరేష్, రాము బాను సీతారాం అలియాస్ భాను అనే 11 మంది పైన కేసు నమోదు చేశారన్నారు. వీరిని కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలిపారు. మిగతా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సిఐ తెలిపారు. డిఎస్పి ఆవుల శ్రీనివాస రావు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి కోర్టుకు హాజరపరచినట్లు సీఐ తెలిపారు.

# గో వధ జరగరాదు

**మొదటిపేజీ తరువాయి**

వధ శాలల ఏర్పాటుకు మున్సిపల్, రెవిన్యూ, పంచాయతీరాజ్ అధికారులను సంప్రదించాలని సూచించారు. తాత్కాలిక జంతు వధ శాలల ఏర్పాటు, అనుమతులు వంటి అంశాలపై జిల్లా మైనార్టీ అధికారి సమన్వయ అధికారిగా పనిచేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఏర్పాట్లు, సమన్వయంలో అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జంతు వధ శాలల పరిస్థితిపై నివేదిక సమర్పించాలని పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులను ఆదేశించారు. జంతు రవాణాను పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన బృందాలు పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ సైతం పశు రవాణాపై నిఘా పెట్టాలని ఆదేశించారు.

**సామాజిక మాధ్యమాల్లో వదంతులు సృష్టిస్తే చర్యలు**

సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా పెట్టమని జిల్లా కలెక్టర్ అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అనవసర వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనిపై పోలీసు శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అనవసర వదంతులు సృష్టించే వారిపైన, వదంతులుపైన సమాచారం అందించాలని ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను కోరారు. పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ రోజున గో వధ జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. డ్రోన్ ద్వారా పరిశీలన చేస్తామని చెప్పారు. కొన్ని సున్నిత ప్రదేశాలను గుర్తించామని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులపైనా నిఘా పెట్టమని తెలిపారు. బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ బక్రీద్ రోజున గో వధ జరగరాదన్నారు. గో వధ జరగకుండా పర్యవేక్షణకు పశు సంవర్ధక శాఖ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. మూడు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఎద్దులను కూడా వధించరాదని అన్నారు. దేనికి ఉపయోగపడదని అధికారికంగా ధృవీకరించిన తరువాత మాత్రమే వధించుటకు అవకాశం ఉందని చెప్పారు. గర్భం దాల్చిన ఏ జంతువును వధించరాదని పేర్కొన్నారు. ఒంటె లను కూడా వధించరాదని చెప్పారు. గో సంరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అనధికార ప్రదేశాలలో గో వధ జరిగే అవకాశాలు ఉన్నాయని, డ్రోన్ ద్వారా నిఘా పెట్టి పరిశీలన చేయాలని కోరారు. ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్థసారథి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, గో సంరక్షణ కమిటీ సభ్యులు బి.వి. శివ రావు, పాల్గొన్నారు.

మనసులోమాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# డిజిటల్ మహానాడును విజయవంతం చేయండి..!

- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల: 25 మే ( మనసులో మాట)**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్, పసుపు సైన్యం రథ సారధి నారా లోకేష్ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 10 క్లస్టర్స్ నందు డిజిటల్ వేదికగా జరిగే మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పసుపు శ్రేణులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ నెల 27,28 తేదీల్లో జరిగే ఈ మహానాడు కార్యక్రమం



లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**క్లస్టర్స్ వారీగా మహానాడు జరిగే ప్రాంగణాల వివరాలు..**

మాచర్ల మండల పరిధిలో విజయపురి క్లస్టర్ 001 కి సంబంధించి డిజిటల్ మహానాడు మాతా సరోవర్ రెసిడెన్సీ, రూరల్ క్లస్టర్002 సంబంధించి పట్టణంలోని BSR కళ్యాణ మండపం నందు, మాచర్ల పట్టణ పరిధిలో రెండు క్లస్టర్స్ గానూ టౌన్ క్లస్టర్003 కు సంబంధించి ప్రత్తిఫ్యాక్టరీలోని శ్రీనివాస కళ్యాణ మండపం, టౌన్ క్లస్టర్ - 004 కు సంబంధించి శ్రీ రామా టాకీస్ నందు, వెల్దుర్తి క్లస్టర్ - 005 కు సంబంధించి టీటీడీ కళ్యాణ మండపం, దుర్గి మండలం పరిధిలోని రెండు క్లస్టర్స్ గానూ దుర్గి క్లస్టర్ 006 కు సంబంధించి సత్యసాయి కళ్యాణ మండపం, దుర్గి 007 సంబంధించి కోలగుట్ల గ్రామంలోని శ్రీ చంద్రమౌళేశ్వరరావు గారి కళ్యాణ మండపం నందు, రెంటచింతల మండల పరిధిలోని క్లస్టర్ 008 సంబంధించి మెదుగు లక్ష్మారెడ్డి కళ్యాణ మండపం నందు, కారంపూడి మండల పరిధిలో రెండు క్లస్టర్స్ గానూ ఒప్పిచర్ల క్లస్టర్009 సంబంధించి స్థానిక శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం, కారంపూడి క్లస్టర్010 కు సంబంధించి శ్రీ పద్మావతి శ్రీనివాస కన్వెన్షన్ నందు డిజిటల్ మహానాడు కార్యక్రమాల నిర్వహణకు శ్రేణులు సిద్ధం చేస్తున్నారు.

# భక్తులకు మజ్జిగ పంపిణీ

**పెదకాకాని, మే 25. మనసులో మాట:**

పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం ఉదయం గుంటూరు నగరమునకు చెందిన గూడూరు రామకృష్ణ ధర్మపత్ని రమాదేవి దంపతుల సహకారంతో భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు ఆలయ చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.




# లేబర్ అడ్డాలను కార్మికులంతా సద్వినియోగం చేసుకోండి

**గుంటూరు మే 25 (మనసులో మాట)**

నగరంలో ఏర్పాటు చేస్తున్న లేబర్ అడ్డా (ఇంటిగ్రేటెడ్ లేబర్ ఆమెనిటీస్ కాంప్లెక్స్) కార్మికుల సంక్షేమానికి ఎంతో దోహదపడుతుందని, దీనిని ప్రతి ఒక్క కార్మికుడు సద్వినియోగ పరచుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ అన్నారు. సోమవారం గుంటూరు నగరంలోని పట్టాభిపురం వద్ద కార్మికులకు ప్రత్యేకంగా నగర పాలక సంస్థ మరియు కార్మిక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన లేబర్ అడ్డా (ఇంటిగ్రేటెడ్ లేబర్ ఆమెనిటీస్ కాంప్లెక్స్) ను కార్మికశాక అధికారులతో కలిసి సందర్శించారు.

తొలుత లేబర్ అడ్డాలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి, విద్యుత్ సౌకర్యం లేకపోవుట గమనించి, వెంటనే విద్యుత్



సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యతనిస్తుందని, దీనికోసం సమీకృత కార్మిక సౌకర్యాల సముదాయంతో లేబర్ అడ్డా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కార్మికులు పని కోసం రోడ్ల మీద వేచి ఉండకుండా, లేబర్ అడ్డాల్లో వేచి ఉండటానికి అన్ని సదుపాయాలతో ఈ అడ్డాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిలో రక్షిత త్రాగు నీరు, ప్రధమ చికిత్స, స్త్రీ పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయుట జరుగుతున్నారు. కార్మికుల నూరు శాతం క్రమబద్దీకరణ కోసం ఆధార్, బ్యాంకు ఖాతా మరియు మొబైల్ అనుసంధానం, హక్కులు బద్రత మరియు ఆర్థిక అక్షరాశ్యత పై నిరంత అవగాహనా తదితర కార్మికుల ఉన్నతి కొరకు సేవలందించే ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు కూడా ఏర్పాటు చేయుట జరుగుతుందన్నారు. దీనిని వీలైనత త్వరలో కార్మిక శాఖ ప్రారంభించి, అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ఏ గాయత్రీ దేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.కార్యదర్శులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయంలో పిజి ఆర్ఎస్ కు 6 అర్జీలు

**తెనాలి మే25మనసులో మాట**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పిజిఆర్ ఎస్)కార్యక్రమం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.స్వీకరించిన అర్జీలను సంబంధిత విభాగాధిపతులకు తగిన చర్యలు తీసుకోవాలని పంపించినట్లు కమిషనర్ తెలిపారు. ఇంజనీరింగ్ సెక్షన్ కు సంబంధించి 29వ వార్డు అమరావతి ఫ్లాట్స్ నందు మురుగు కాలువల కొరకు నిర్మాణం, ఐతానగర్ వెలగా వెంకటప్పయ్య వీధి నందు ప్రక్కన ఉన్న ఖాళీ స్థలమును శుభ్రమము చేయించాలని, జి. అనూష,ఐతానగర్ ఇంటి సర్వే గురించి, కన్నెగంటి గిరికుమార్ 30వ వార్డు అమరవర్తి ఫ్లాట్స్ లక్ష్మి వైభవ్ అపార్టుమెంటు రోడ్డు తవ్వి మురుగు కాలువలు కట్టిఉన్నారు. దానిని తొలగించుటకు, సి.హెచ్. సువర్ణంజలీ, ఐతానగర్ ఇంటి సర్వే గురించి, రావూరి సుమని చినరావూరు డొంక నందు నడక దారి ఆక్రమణలు తొలగించాలని అర్జీలు సమర్పించారు ఈ అర్జీల పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.



# నాగార్జునసాగర్ కుడి కాల్వ నుండి దిగువకు తాగునీరు విడుదల

- రెండు గేట్లు ద్వారా కొన్ని రోజుల పాటు నీరు విడుదల కొనసాగుతుంది

**విజయపురిసౌత్, మే25 (మనసులో మాట):**

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కుడి కాల్వ (జవహర్ కాల్వ) ద్వారా త్రాగునీటి అవసరాల కోసం డ్యామ్ గేట్ల అధికారులు డీఈఈ శ్రీకాంత్, ఏఈఈ సుధా నీటిని కాల్వ రెండు గేట్ల ద్వారా దిగువకు విడుదల చేశారు.వేసవి కాలం తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నీటి విడుదల కొన్ని రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. డ్యామ్ పరిధిలోని క్రస్ట్ గేట్ల నిర్వహణ, నీటి విడుదల ప్రక్రియను డ్యాం సిబ్బంది పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గేట్స్ విభాగం డీఈఈ శ్రీకాంత్, ఏఈఈ సుధా, డ్యాం సిబ్బంది యాంపల్లి రమణ తదితరులు పాల్గొని సాంకేతిక ఏర్పాట్లను పూర్తి చేశారు. కాల్వ పరివాహక ప్రాంతాల ప్రజలు త్రాగునీటిని పొదుపుగా వాడుకోవాలని, కాల్వల వెంబడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బలం.. సంచలన తెలుగు దిన పత్రిక

# అభివృద్ధి పనుల నాణ్యత పై కన్నేసి ఉంచండి

**గుంటూరు మే 25 (మనసులో మాట)**



నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిర్వహణలో కాంట్రాక్టర్లు నాణ్యతాప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయలాని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని 2వ డివిజన్ లలోని మణిపురం బ్రిడ్జ్, సీతా నగరం మరియు నగరంలోని ప్రధాన రహదారుల్లో అధికారులతో కలిసి పర్యటించి పారిశుధ్య పనులు, అభివృద్ధి పనులను తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత మణిపురం బ్రిడ్జ్ వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా నిర్మించిన సైడు కాలువ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ, అభివృద్ధి పనులు నిర్వహించడానికి ముందే మార్కింగ్ ని పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి చేయాలని, తద్వారా పనుల్లో సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. అలాగే డ్రైన్ నిర్మాణానికి కరెంట్ పోల్స్ అడ్డుగా ఉంటే వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి, కరెంట్ పోల్స్ షిఫ్ట్ చేసిన తరువాత మాత్రమే పనులు ప్రారంభించాలన్నారు. అలాగే అభివృద్ధి పనులు జరిగే సమయంలో ఇంజనీరింగ్ అధికారులు మరియు ఏమినిటి కార్యదర్శులు అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి, పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సీతానగర్ నందు పర్యటించి సెక్రటరీలు నిర్వహిస్తున్న వివిధ సర్వేల వివరాలు మరియు వాటి పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. డివిజన్లలో జరుగుతున్న పారిశుధ్య పనులను తనిఖీ చేసి, నూరు శాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ జరగాలని, ప్రజల వద్ద నుండివ్యర్థాలను తడి పొడి వ్యర్థాలుగా విభజించి సేకరించాలన్నారు. అలాగే ప్రజలు గృహాల వద్దే హోం కంపోస్ట్ తయారు చేసేలా వారికి అవగాహన కలిగించాలని ఆదేశించారు. అంతేకాక నగరంలోని ప్రధాన రహదారుల్లో పర్యటించి, పలు ప్రాంతాలలో పోస్టర్లు మరియు బ్యానర్లు ఉండుట గమనించి, వెంటనే వాటిని తొలగించి, బాధ్యులైన వారి పై అపరాధరుసుము విధించాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఇంచార్జ్ అదనపు కమిషనర్ జి.సాంబశివరావు, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది, ప్రజారోగ్యాధికారులు సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్ ను కలిసిన డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్

**గురజాల, మే 25: (మనసులో మాట )**

తేదేపా సీనియర్ నేత, చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ ఆయనతో పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించడం జరిగింది అని చెప్పారు.యువత, అభివృద్ధి, ప్రజాసేవ పట్ల ఆయన చూపుతున్న దృక్పథం ఎంతో ప్రేరణనిచ్చింది అని ఆయన తెలియచేసారు.





# పోలీసులకు హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్

**సత్తెనపల్లి మే 25 (మనసులో మాట)**

సత్తెనపల్లి పట్టణంలోని వావిలాల గోపాలకృష్ణయ్య పార్కులో రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో సత్తెనపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బందికి హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ కార్యక్రమంను నిర్వహించరు. ఈ కార్యక్రమము సోమ, మంగళ, బుధవారాలు మూడు రోజులు జరుగుతుంది. ఈ మెడిటేషన్ ప్రోగ్రాం పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సత్తెనపల్లి డిఎస్పీ మేదరమెట్ల హనుమంతురావు పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానికి రామచంద్ర మిషన్ నుండి యోగా గురువు సుజాత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి సబ్ డివిజన్ నుండి 100 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది, అధికారులకు ఉన్న ఒత్తిడిని తగ్గించడం కోసం చేపట్టబడినటువంటి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ సర్కిల్ సిఐలు ఎం నాగమల్లేశ్వరరావు, కిరణ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి మే 25 (మనసులో మాట)**

సత్తెనపల్లి పట్టణంలోని రఘురాం నగర్ ప్రజావేదిక నందు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి23నెలలోనే 820మంది లబ్ధిదారులకు 8 కోట్ల 58 లక్షల 41,950 రూపాయలు కూటమి ప్రభుత్వం అందించిందన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని,పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారని, పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం మన్నారు .బాధితులకు అండగా సీఎం సహాయనిధి ఉందన్నారు.గత ప్రభుత్వంలో సీఎం సహాయ నిధి నిర్వీర్యం అయిపోయింది గత ఐదు సంవత్సరాలతో పోల్చుకుంటే సత్తెనపల్లి నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుంది. కూటమి ప్రభుత్వంలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ని ఉస్తుందన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 30మంది లబ్ధిదారులకు మంజూరైన 17లక్షల 77వేల 241రూపాయల విలువ గల చెక్కులను అందించారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గపట్టణ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ రాజాబాబు పిలుపు**

**ఒంగోలు మే 25 (మనసులోమాట)**




ప్రజల సంతృప్తే లక్ష్యంగా ' మీకోసం ' అర్జీలను సహేతుకంగా, సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ( మీకోసం ) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎస్.డి.సీ.లు కళావతి, మాధురి, డిపిఓ వెంకటేశ్వరరావులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరం పరిష్కరించడంతో పాటు అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారం ఉండాలన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే, దానికి గల కారణాలను అర్జీదారునికి అర్థమయ్యే విధంగా ఎండార్స్‌మెంటు ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదన్నారు. అధికారి తీసుకున్న చర్యలతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదులు మళ్లీ రీఓపెన్ కాకూడదని, ఒకవేళ ఏదైనా అర్జీ రీఓపెన్ అయితే సంబంధిత అధికారి తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించాలని కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 286 అర్జీలు వచ్చాయి. వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు ఇందులో పాల్గొన్నారు.





# ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారించాలి

- జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు
- పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( మీకోసం) కార్యక్రమంకు 66 ఫిర్యాదులు

**ఒంగోలు మే 25(మనసులోమాట)**

ప్రకాశం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన “మీకోసం” కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులు స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. ఫిర్యాదులను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. నడవలేని వారి వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

ప్రత్యేకంగా వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ మరియు ఫోన్ ద్వారా జిల్లా ఎస్పీ తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలపై వెంటనే విచారణ చేపట్టి, చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు సత్వరం న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు.

జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ భూ వివాదాలు, కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, చీటింగ్/జాబ్ ఫ్రాడ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి.శ్రీధర్, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హాజరత్తయ్య, సంతమాగులూరు సీఐ శేషగిరి రావు,కొండేపి సీఐ రమణయ్య, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బాసట సామాజిక సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో వేసవి శిక్షణశిబిరాలు

- ఆటపాటలతోనే విద్యార్థుల్లో విజ్ఞాన వికాసం
- యడ్లపాడు, లింగారావుపాలెంలో నైపుణ్యాల సందడి

**యడ్లపాడు, మే 25 మనసులో మాట**



విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కళలు ఎంతగానో దోహదపడతాయని బాసట సామాజిక సాంస్కృతిక వేదిక అధ్యక్షులు నూతలపాటి కాళిదాసు అన్నారు. బాసట సామాజిక సాంస్కృతిక వేదిక నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఆహ్లాదకరంగా కొనసాగుతున్నాయని శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా మట్టితో బొమ్మలు తయారుచేయడంపై శిక్షణ ఇచ్చారని, విద్యతోపాటు విజ్ఞాన, వినోద దాయకమైన కార్యక్రమాలతో విద్యార్థులలో మానసిక పరిపక్వత వస్తుందన్నారు. నూతన ఆలోచనలు రేకెత్తించేందుకు, నూతన ఆవిష్కరణలు చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. శిక్షకుడు లక్ష్మణ్ రావు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలగా మట్టితో కళాకృతులను (క్లేమౌల్డింగ్) తయారుచేయడంపై శిక్షణ ఇస్తున్నానన్నారు. జంతువులు, పండ్లు, కూరగాయలు, పువ్వులు వంటి కళాకృతులను మట్టితో ఎంత తేలికగా తయారుచేయవచ్చో నేర్పించాఅన్నారు.సుమారు 100మందికి పైగా విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వివిధ రకాల కళాకృతులను తయారుచేశారు. మండల పరిధిలోని యడ్లపాడు, లింగారావుపాలెం గ్రామాలలో గత 25 రోజులుగా సాగుతున్న వేసవి ఉచిత నైపుణ్యాల శిక్షణ సోమవారం 25వ రోజుకు చేరుకున్నాయి. వివిధ గ్రామాల నుంచి హాజరయ్యే విద్యార్థులకు పుస్తకాలకే పరిమితం కాకుండా కాకుండా కథలు చెప్పడం, రాయించడం వంటి ప్రక్రియల ద్వారా వారిలో ఊహాశక్తిని పెంచుతున్నారు. అలాగే సైన్స్ అంశాలను సరళమైన ప్రయోగాల ద్వారా ఇక్కడ వివరించారు. ఆంగ్లం, తెలుగు, హిందీ, గణితం సబ్జెక్టులతో ఆటు హ్యాండ్‌రైటింగ్, మిమిక్రీ కళల్లో శిక్షణ ఇస్తున్నారు. అద్భుత ప్రయోగాలు..ఆకట్టుకునేలా శిక్షణలు

ముఖ్యంగా ప్రాథమిక సబ్జెక్టులైన తెలుగు, ఇంగ్లీష్, గణితం, హిందీలతో పాటు హ్యాండ్‌రైటింగ్, మిమిక్రీ వంటి వినూత్న కళల్లో శిక్షణ ఇస్తున్నారు. గణితంలో క్లిష్టమైన లెక్కలను ‘వేద గణితం’ మ్యాజిక్స్ ద్వారా ఆటల రూపంలో సులభంగా నేర్పించారు. సైన్స్ విభాగంలో న్యూటన్ మూడో గమన సూత్రాన్ని అనుసరించి రాకెట్ ప్రయోగాన్ని నమూనా, నలుపు - తెలుపు రంగుల బెలూన్ల సహాయంతో ఉష్ణోగ్రతని గ్రహించే ప్రయోగం, మెదడుకు - చేతికి ఉన్న సమన్వయాన్ని ‘బాల్ అండ్ కప్’ ఆట ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించారు. ప్లాస్టిక్ స్ట్రాలతో స్వరపేటిక అనుకరణ చేయడం ద్వారా ధ్వని గుణాలను కళ్ళకు కట్టినట్లు వివరించారు. పక్షులు, విమానాలు గాల్లో ఎగిరే విధానాన్ని ‘స్ట్రీమ్ లైన్’ పద్ధతి, దినపత్రికల ద్వారా ధ్వనిని జనింపజేయడం పిల్లలను ఎంతగానో ఆకట్టుకుంది. నేటి తరం ఎక్కువగా అలవాటు పడుతున్న కూల్ డ్రింక్స్‌లో ఉండే రసాయన దుష్ప్రభావాలను వివరిస్తూ, వాటికి దూరంగా ఉండాలని నిపుణులు హెచ్చరించారు. వీటికి బదులుగా సహజసిద్ధమైన చెరుకు రసం, నిమ్మరసం, పండ్ల రసాలు మరియు మజ్జిగ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఇక చిత్రలేఖనంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. చివరిగా మట్టితో వివిధ రకాల బొమ్మల తయారీపై శిక్షణ ఇచ్చారు. అనంతరం క్రీడా, సాంస్కృతిక పోటీలు పిల్లల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆయా పోటీల్లో విజేతలకు ఈ నెల 29వ తేదీన లింగారావుపాలెంలో జరిగే ముగింపు సమావేశంలో బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మట్టి బొమ్మల తయారీ శిక్షణ ఇచ్చిన లక్ష్మణరావు మాస్టారు, ఎలాంటి ప్రతిఫలాక్షా లేకుండా స్వచ్ఛందంగా విచ్చేసి పిల్లల భవిష్యత్తు కోసం సేవలు అందించిన రిసోర్స్ పర్సన్లకు బాసట ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసట అధ్యక్షులు నూతలపాటి కాళిదాసు, కార్యదర్శి సామినేని శ్రీనివాసరావు, కోశాధికారి కేతా రామబ్రహ్మం, విద్యా విభాగం కన్వీనర్ కల్లూరి శ్రీనివాస్, చెరుకూరి సృజన, అభినందించారు.



# ప్రజా అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించం

**గుంటూరు మే 25 (మనసులో మాట).**

ప్రజల నుండి అందే అర్జీల పరిష్కారం పట్ల అధికారులు త్వరితగతిన స్పందించాలని, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రతి గురువారం పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కార పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్విస్తామన్నారు. కేవలం కాగితాల మీద లేదా ఆన్‌లైన్ రికార్డుల్లో అర్జీలను పరిష్కరించినట్లు చూపడం సరి కాదని, క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారు సంతృప్తి చెందేలా పనులు జరగాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలన్నారు. అర్జీల్లో ఏదైనా సమస్య పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.పిజిఆర్ఎస్ ద్వారా 45 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 13, ఇంజినీరింగ్ విభాగం 13, రెవెన్యూ విభాగం 16, ప్రజారోగ్య విభాగం 1, అకౌంట్స్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో, అదనపు కమిషనర్ (ఇంచార్జి)జి.సాంబశివరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ జి. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ లు, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

## గో సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

# భజరంగ్ దళ్ సేవా సమితి

**ఒంగోలు మే 25, మనసులో-మాట**

ఒంగోలు నగరంలో 17వ తారీకున విశ్వ హిందూ పరిషత్ బజరంగ్దళ్ మరియు హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ శోభాయాత్ర విజయవంతం గా నిర్వహించుకోవడం లో సహకరించిన పోలీస్ అధికారులకు అభినందనలు తెలియజేస్తూ, ఒంగోలు డి.ఎస్.పిని కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే ఈనెల 27వ తారీకున జరిగే బక్రీదు పండుగ సందర్భంగా గో వధ జరగకుండా, గో సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షులు చిమ్మిరి బాలకృష్ణ , VHP సభ్యులు గడ్డం శ్రీనివాస రావు , శ్రీ సోమ సుబ్బారావు , ఈమని బలరాము ఇనమన మెల్లూరి సీతారామయ్య రామదండు వీరాంజనేయులు పాల్గొనడం జరిగింది...

# అయ్యవారిపల్లె దగ్గర ఎం ఎస్ ఎం ఈ పార్కుకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)




తొలి విడతగా 20 ఎకరాల్లో 9 కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నారు.

ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర ఆదాయాన్ని పెంచడమే కాకుండా, యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా రామాయపట్నం పోర్టు, బిపిసిఎల్, ఇండోసోల్ కంపెనీలు ఇప్పటికే ఏర్పాటు కాగా, కొత్తగా ఎం ఎస్ ఎం ఈ పార్కు రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. తన సొంత మండలానికి త్వరలో అనేక పరిశ్రమలు రాబోతున్నాయన్న సంతోషం కంటే.... వేల మందికి ఉపాధి దొరుకుతుందన్న ఆనందమే ఎక్కువగా ఉందన్నారు.

వలేటివారిపాలెం చుట్టుపక్కల గ్రామాల నుంచి వలసలు ఎక్కువగా ఉంటాయని, పరిశ్రమలు వస్తే వారందరికీ ఇక్కడే ఉపాధి దొరుకుతుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. నియోజవర్గానికి చెందిన వారు ఎవరైనా, ఇక్కడ పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తే, వారికి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు. రాబోయే రోజుల్లో అయ్యవారిపల్లె ప్రాంతం పారిశ్రామిక నగరంగా మారడం ఖాయమన్నారు. నీటి వసతి కోసం రాళ్లపాడు రిజర్వాయర్, పక్కనే జాతీయ రహదారి ఉండటం కూడా కలిసి వచ్చే అంశాలుగా పేర్కొన్నారు.

కందుకూరు నియోజకవర్గానికి ఇంత మంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ కి ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి అనేక ప్రతిపాదనలతో వారిద్దరి దగ్గరికి ఎన్నోసార్లు వెళ్లి వివరించడం జరిగిందన్నారు. వారి సహకారం వలనే పార్కుకు శంకుస్థాపన చేయగలిగామన్నారు. ఈ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్నారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేయాలనుకునే వారికి ఈ ఎం ఎస్ ఎం ఈ పార్క్ చక్కని అవకాశమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 పైగా ఇలాంటి పార్కులకు ముఖ్యమంత్రి గారు వర్చువల్ గా శంకుస్థాపన చేశారన్నారు. ఈ పార్కు ద్వారా వచ్చే అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డిఈ స్వర్ణలత, ఎంపీడీవో శంకర్రావు, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కండ్రా మాల్యాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మంచాల మల్లికార్జున పార్టీ నాయకులు రాజా, కోడలి భాస్కర్ ఎల్లంపల్లి భరత్ ఆవుల నరేష్ కామినేని రఘు, చెరువుపల్లి మాల్యాద్రి కామినేని అశోక్, కామినేని వీరయ్య, ప్రగడ శీను, కాకుమాని హర్ష, మార్తాల సుబ్బారెడ్డి, చొప్పర బ్రహ్మయ్య, మానికొండ కొండయ్య, వలేటి మధు, పసుపులేటి సుధాకర్, కర్ల కృష్ణారెడ్డి, ప్రగడ మోహన్ మరియు అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## దళితుల అక్రమ అరెస్టుల పై రాస్తారోకో


**కొల్లూరు మే 25 (మనసులో మాట):**

పోలీసులు అక్రమ అరెస్టులు చేశారని దళితవాడలో రోడ్డ పై బైఠాయించారు. సోమవారం కొల్లూరు దళితవాడలో ప్రధాన రహదారిపై మహిళలు బైఠాయించి తమ పిల్లలను ఎందుకు అరెస్టు చేశారు తమకు తెలియకుండా చేశారని వాపోయారు. మహిళలు రోడ్డుపై బైఠాయించడంతో రెండు వైపులా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విషయం తెలుసుకున్న వేమూరు సీఐ వీరాంజనేయులు కొల్లూరు ఎస్సై కోటేశ్వరరావు హుటా హుటిన రాస్తారోకో దగ్గరకు చేరుకుని రోడ్డుపై బైఠాయించిన వారందరినీ లెగవమనడంతో వారు లెగవ పోయేసరికి పోలీసులకు మహిళలకు వాగ్వాదం పెరిగింది. సీఐ వీరాంజనేయులు వీడియోల ఆధారంగా అరెస్టు చేశామని వీడియోలు చూపించిన తర్వాత వారు అర్థం చేసుకుని రోడ్డుపై నుంచి పక్కకు వెళ్లిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం తీరింది.

## నిషేధిత పారాక్వాడ్ పురుగు మందులు అమ్మవద్దు

**సత్తెనపల్లి మే 25 (మనసులో మాట)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పారాక్వాట్ డైక్లోరైడ్ 24 శాతం ఎస్ ఎల్ దాని అన్ని ఫార్ములేషన్ల పైన అమ్మకం, పంపిణీ వినియోగం పైన తాత్కాలిక నిషేధం విధించినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రవిబాబు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నిషేధం తక్షణమే మే 22 నుంచి అమల్లోనికి వచ్చినట్లు, ప్రచురణ తేదీ నుంచి అరవై రోజుల పాటు అమల్లో ఉంటుందని తెలియచేశారు. నిషేధం సమయంలో ఎవరైనా అమ్మిన ఎడల కీటక నాశన చట్టం 1968 లోని సెక్షన్ 27(1)మరియు సెక్షన్ 3 లోని క్లాజ్ (ఇ)ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేశారు.



## ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్ ను ప్రారంభించిన మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేటమే 25 మనసులో మాట**

పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పద్మశాలియ సంఘ ముఖ్య నాయకులు అవ్వారు బసవయ్య ద్వితీయ కుమారుడు నాగరాజు నూతనంగా ఏర్పాటు చేసిన "భావన ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై యూనిట్‌ను ప్రారంభించారు. మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ, మీరు ప్రారంభించిన ఈ వ్యాపారం విజయవంతంగా ముందుకు సాగి, మరింత అభివృద్ధి చెంది ఇంతకు పదింతలు లాభాలు ఆర్జించేలా భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. అలాగే వారి మరో సంస్థ భావన లేడీస్ టైలర్స్ & కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మగ్గం వర్క్స్ ను కూడా సందర్శించి వారిని అభినందించి, వ్యాపార రంగంలో మరింతగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారివెంట గేరా లింకన్, అవ్వారు పెద మస్తాన్, జంజనం వెంకట్రావు, గ్రంది ఆంజనేయులు, తదితరులున్నారు.

# భానుడి ప్రతాపంతో బెంబేలెత్తిన ప్రజలు

**చీరాల మే 25 ( మనసులో మాట)**



ఐఎండి శాఖ అధికారులు ప్రకటించిన మాదిరిగా సోమవారం భానుడి ప్రతాపానికి పట్టణ ప్రజలు బెంబేలెత్తిపోయారు. రోహిణి కార్తె మొదటి రోజు కావడంతో సూర్య భగవానుడు తమ విశ్వరూపాన్ని ప్రదర్శించాడని చెప్పవచ్చు. ఉదయం 9:00 నుండి మొదలైన వేడి గాలులు సాయంత్రం 6 గంటలైనా తగ్గకపోవడంతో ప్రజలు ఉక్క పోతకు గురైనారు. నిత్యం వేలాదిమంది ప్రయాణికులు, పాదచారులతో సందడిగా ఉండే పట్టణ ప్రధాన వీధులు నిర్మానుష్యంగా మారిపోయాయి. ముందుగా ఐఎండి అధికారులు హెచ్చరించిన విధంగా 43 డిగ్రీల నుండి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదై ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావాలంటేనే భయపడిపోయారు. ఎండల దాటికి తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఎవరు రోడ్డు మీదికి రావడం లేదు. పట్టణంలో వ్యాపారస్తులు వ్యాపారాలు సరిగా సాగక మధ్యాహ్నం సమయంలో మూసివేస్తున్నారు. అంతేగాక పట్టణంలో ఎక్కడ సరియైన చెట్లు లేని కారణంగా అత్యవసర పరిస్థితుల లో బయటకు వచ్చిన ప్రయాణికులు నిల్చోడానికి నీడ లేక అల్లాడిపోతున్నారు. పట్టణ ప్రధాన వీధులలో ఉన్నటువంటి కొబ్బరి బోండాలు, చెరుకు రసం, కూల్ డ్రింక్స్ వ్యాపారాలు మినహా అన్ని రకాల వ్యాపారాలు సక్రమంగా సాగక వ్యాపారస్తులు విలవిలలాడిపోతున్నారు. గతంలో సేవా సంఘాల పేరుతో పట్టణ ప్రధాన వీధులలో చలివేంద్రాలు ఏర్పాటుచేసి దాహాన్ని తీర్చేవారు. ఈ వేసవిలో ఎవరు అంతగా చలివేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో పాదచారులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. రోహిణి కార్తెలో రోళ్ళు పగిలే ఎండలు కాస్తాయని పెద్దలు చెప్పిన మాటలు నిజం చేస్తూ రోహిణి కార్తె మొదటి రోజున భానుడు తమ ప్రతాపాన్ని ప్రదర్శించాడు. తప్పనిసరి పరిస్థితుల్లో పట్టణానికి వచ్చిన ప్రయాణికులు, స్థానిక ప్రజలు వీస్తున్న వేడిగాలుల తో ముఖాలకు రుమాలు కట్టుకొని తిరగవలసి వచ్చింది. రోహిణి కార్తెను దృష్టిలో ఉంచుకొని పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీధులలోనైనా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే మంచిదని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా బస్టాండ్, రైల్వే స్టేషన్, గడియార స్తంభం సెంటర్, మార్కెట్ సెంటర్ తదితర ప్రధాన సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో ప్రజలపై భారాలు మోపొద్దు – రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ఉపశమనం కల్పించాలి: షేక్ నాగుల్ మీరా..

**మనసులో మాట న్యూస్ మే 25 గుంటూరు**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రాష్ట్ర ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో "రాష్ట్రంలో ధరలు పెరగనివ్వం, ధరలు తగ్గిస్తాం" అని హామీలు ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఇప్పుడు పెరిగిన ఇంధన ధరల విషయంలో ప్రజలకు ఉపశమనం కల్పించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఇటీవల పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా పెరుగుతుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా రైతులు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, కార్మికులు, మధ్యతరగతి కుటుంబాలపై ఈ ధరల పెంపు ప్రత్యక్ష ప్రభావం చూపుతోందన్నారు. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు అధికమై, దాని ప్రభావంతో కూరగాయలు, నిత్యావసర వస్తువులు, నిర్మాణ సామగ్రి తదితర అన్ని వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నాయని నాగుల్ మీరా విమర్శించారు.

ఒకవైపు ప్రజలు నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతుంటే మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రజల జీవనాన్ని మరింత కష్టతరం చేస్తోందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర పన్నులను తగ్గించడం ద్వారా పెరిగిన ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే



రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రజలకు ఉపశమనం కల్పించాలని నాగుల్ మీరా కోరారు.

గతంలో దేశంలోని పలు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇంధన ధరల పెంపు సమయంలో ప్రజలపై భారం తగ్గించేందుకు రాష్ట్ర పన్నులు (VAT) తగ్గించిన దాఖలాలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు గతంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన సందర్భాల్లో రాష్ట్ర పన్నులను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాయని పేర్కొన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పన్నులు తగ్గించడం లేదా సబ్సిడీ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఊరట కల్పించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగే అవకాశముందని హెచ్చరించారు. ప్రజలపై భారం మోపే విధానాలను విరమించి, ప్రజా సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని షేక్ నాగుల్ మీరా ప్రభుత్వాన్ని కోరారు.

# రోహిణి కార్తిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రేపల్లె మే 25మనసులోమాట**

రోహిణి కార్తె మే 25 నుండి ప్రారంభం కావడంతో ఎండలు తీవ్రత అధికంగా ఉంది ప్రతి ప్రదేశంలోనూ 41 డిగ్రీల నుండి 48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత శాతం పెరగడంతో ప్రజలు వడగాలులకు వడగాల్పులకు బీ తి లు తున్నారు బయటకు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు తమ చిన్నారులను వృద్ధులను కాపాడుకునేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారు సూర్యుడు ఉదయించిన దగ్గర నుండి కూడా భగభగ మండుతూ వేడిగాలులు రావడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు దీనికి తోడు ఆ ప్రకటిత విద్యుత్ కోతలతో తల్లడిల్లి పోతున్నారు. వ్యాపారస్తులు వ్యాపారాలు లేక కనీసం కరెంటు బిల్లులు కూడా సంపాదించలేక పోతున్నామని వాపోతున్నారు ఉదయం 10 గంటలు దాటితే బయటకు ప్రజలు తిరిగే పరిస్థితుల్లో లేరు వీధులన్నీ ఖాళీగా కనిపిస్తున్నాయి చల్లదనం కోసం శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది తాటి ముంజలు కొబ్బరి నీళ్లు శీతల పానీయాలు కోసం ప్రజలు క్యూ కడుతున్నారు. అధికారులు 10 గంటలకే ప్రభుత్వ కార్యాలయానికి చేరుకొని ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి సరైన సదుపాయాలు లేక నాన్న యాగీ చేస్తున్నారు

రోహిణి కార్తె 25 మే 2026

రోహిణి కార్తె సమయంలో ఎండలు అత్యంత తీవ్రంగా ఉంటాయిఈ వేడికి కారణంగా శరీరం నుండి నీటి శాతంతగ్గి డీహైడ్రేషన్,అలసట,తలనొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. డీహైడ్రేషన్ నివారణ చిట్కాలురో జంతా తరచుగా నీరు తాగండని డాక్టర్లు చూపిస్తున్నారు ఓ ఆర్ ఎస్ నిమ్మరసం,మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి పానీయాలు తీసుకోలని తెలియజేస్తున్నారు పుచ్చకాయ,దోసకాయ,ఖర్బూజ వంటి నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లు తినండి. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపీ,ఛత్రి ఉపయోగించండి. మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు అవసరం లేకపోతే బయటకు వెళ్లవద్దు. సడలైన,లేత రంగు దుస్తులు ధరించండి.. రోహిణి కార్తె*మే 25వ తేదీ ప్రారంభమై*జూన్ 8న ముగుస్తుంది. అందరూ బాగుండాలి..అందులో మనం ఉండాలి


# పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ఆందోళన

**తెనాలి మే25మనసులో మాట**

పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని తెనాలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో సిపిఎం పార్టీతో కలిసి సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ డిమాండ్ చేస్తున్నా




మన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం బాబు ప్రసాద్, ఊసేన్ వలి, తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశి ధర్, గుంటూరు జిల్లా జెనరల్ సెక్రటరీ యన్నం శెట్టి శివరామకృష్ణ ప్రసాద్, మీడియా కోఆర్డినేటర్ మాదల పూర్ణచంద్రావు,తెనాలి బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ సోలా శంకర్.పి. శివకుమార్, భీమా రమేష్, పి. స్టీవెన్ బాబు, వై. శంకర్, కే. కోటేశ్వరరావు,యస్ సుబ్బారావు, షేక్ నాగూర్,పి కార్తీక్, అఖిల్, పూలేరామ్.బి శ్రీను ఎన్.మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



# బి.వి.ఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్‌గా బూదాల సామేలు నియామకం

- **స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ బలోపేతం-జిల్లా అధ్యక్షుడు బూదాల బాబురావు**

**నరసరావుపేట మే 25 (మనసులో మాట)::**

బహుజన సమాజ్ పార్టీ అనుబంధ విభాగమైన బహుజన వాలంటరీ ఫోర్స్ పల్నాడు జిల్లా కన్వీనర్‌గా రొంపిచర్ల మండలం, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామానికి చెందిన బూదాల సామేలు నియమితులయ్యారు. ఈ మేరకు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు ఒక ప్రకటనలో అధికారికంగా తెలియజేశారు.ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు బూదాల బాబురావు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేరేళ్ల రాజుల ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీలోని అన్ని అనుబంధ విభాగాలు క్షేత్రస్థాయిలో కదలాలి. జిల్లాలోని అన్ని బూత్‌లు,వార్డులు,గ్రామ, మండల మరియు నియోజకవర్గ స్థాయి కమిటీలను పటిష్టం చేసి, పార్టీని బలోపేతం చేయడమే మన ముందున్న ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా బి.వి.ఎఫ్ జిల్లా కన్వీనర్‌గా నియమితులైన బూదాల సామేలు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేరేళ్ల రాజుకి మరియు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆనందరావు, యాకోబు,అఖిల్, కొండయ్య, మరియబాబు,గోపి, నాగరాజు తదితరులు పాల్గొని నూతన కన్వీనర్‌కు అభినందనలు తెలియజేశారు.

# నేడు ప్రదర్శించనున్న మాతృత్వం నాటికలో సన్నివేశం

**నాదెండ్ల మే 25, మనసులోమాట,**

నాదెండ్ల మండలంలోని,సాతులూరు బండారుపల్లి వారి పాలెం ప్రాథమిక పాఠశాల వద్ద నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ నాలుగవ జాతీయస్థాయి నాటిక పోటీలు మంగళవారం బండ్ల శివరామకృష్ణ కళా ప్రాంగణం లో మూడు నాటికలు ప్రదర్శన నిర్వహించనున్నట్లు పోటీల ప్రధాన కార్యదర్శి నడింపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం 7:30 గంటలకు పోటీలను ప్రారంభించడం జరుగుతుందని తెలుగు కళా సమితి విశాఖపట్నం వారిచే చిటికెన వేలు, రెండవ ప్రదర్శన శ్రీ రమణ కళ నిలయం గుంటూరు వారి మాతృత్వం, మూడో ప్రదర్శన శ్రీ విశ్వ కళా చైతన్య వేదిక పొన్నూరు వారిచే సూక్తం నాటికలు తోపాటు చదలవాడ శృతిలయ ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సుమధుర గీతాలు గొట్టిపాటి రామారావు, బొల్లెపల్లి సుబ్బారావు బృందం, జ్యోతి ప్రజ్వలన పాటిబండ్ల సాంబశివరావు, సభా పరిచయం నడింపల్లి వెంకటేశ్వరరావు సభాధ్యక్షులుగా, ప్రముఖ హైకోర్టు న్యాయవాది పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA



## భార్య వుండగా మరో మహిళను పెళ్లి చేసుకొని విడాకులు కావాలని వేధిస్తున్న భర్త అశోక్ పై చర్యలు తీసుకోవాలని ఎస్పీ ని కలసిన భార్య ఆమె బంధువులు

**నరసరావుపేట మే 25 (మనసులో మాట)::**

పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో ఎస్పీ ని వినుకొండ మండలం దొండపాడు గ్రామానికి చెందిన పిడతల బ్రహ్మేశ్వరి తన భర్త ప్రతిరోజు మద్యం తాగి అదనపు కట్నం కోసం అత్త చెన్నమ్మ మామ శ్రీను ఆడబిడ్డ విజయలక్ష్మి లతోపాటు మరిది గణేష్ లు వేధిస్తూ తన భర్త మహేశ్వరి అనే అమ్మాయిని రెండో వివాహం చేసుకున్నాడని దానికి సంబంధించిన అన్ని పెళ్లి ఫోటోలు ఎస్సై గారికి ఇవ్వడం జరిగింది తన నుండి విడాకులు కావాలని ప్రతిరోజు కొడుతూ ఇంటి నుండి గెంటి వేస్తే తన గ్రామం వెళ్ళిన బ్రహ్మేశ్వరి ఇంటి పైకి అర్ధరాత్రి మద్యం తాగి వచ్చి తన తండ్రి గాలయ్య ను కాలు విరిగే దాకా కొట్టి చెల్లెలు కోటేశ్వరి పై పాశవికంగా దాడి చేశాడని వినుకొండ ప్రభుత్వ వైద్యశాల లో ఎమ్మెల్సీ ఐ అదనపు చికిత్స కోసం నరసరావుపేట ప్రభుత్వ హాస్పిటల్ లో సర్జరీ చేయించుకుని వారం రోజులు ఉన్నప్పటికీ దానికి సంబంధించిన కేసు నమోదు చేయకపోగా రెండో వివాహం చేసుకొని భార్యా పిల్లల్ని ఇబ్బందులకు గురి చేస్తూ అతనికి మద్దతుగా అత్తా మామ మరిది ఆడబిడ్డలు వ్యవహరిస్తున్నారని వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సై ఉదయలక్ష్మికి ఫిర్యాదు చేస్తే రెండు కేసులు పట్టించుకోకపోగా కనీసం ముద్దాయిలను పిలిపించి మాట్లాడే పరిస్థితి లేదని రాత్రి అనగా నిన్నటి రోజున వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సై ఉదయలక్ష్మితో మాట్లాడితే నేను కేసు కట్టనని మీకు చేత అయిన వాళ్ళ దగ్గరికి వెళ్లి చేయించుకోమని దురుసుగా నిర్లక్ష్యంగా బాధితురాలు బ్రహ్మేశ్వరి కి సమాధానం చెప్పిందని జిల్లా ఎస్పీ ని కలిసి తనకు న్యాయం చేయమని కోరింది ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో గతంలో ఇరువురి మధ్య అక్రమ సంబంధాలు ఉంటే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భార్యగా కేసు నమోదు చేసిన ఎస్ఐ ఉదయలక్ష్మి భార్య ఉండగానే మరో మహిళను పెళ్లి చేసుకున్న భర్తపై ఎటువంటి కేసు నమోదు చేయకుండా కాలయాపన చేయటం వెనక ముద్దాయిలకు కొమ్ముకాస్తుందని ఎమ్మెల్సీ అయిన కేసును కూడా 15 రోజులు పాటు నమోదు చేయలేదంటే ఆ పోలీస్ స్టేషన్లో బాధితుల పక్షాన ఏ స్థాయి నిర్లక్ష్యం నడుస్తుందో జిల్లా అధికారులు గమనించాలని బ్రహ్మేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయకపోతే ఐజీ దృష్టికి వెళతామని డా గోదా జాన్ పాల్ మాట్లాడారు ఎస్పీ ని కలిసిన వారిలో బాధితురాలు బ్రహ్మేశ్వరి తో పాటు ఆమె తల్లి జల్ది సుజాత,వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షుడు రాయిని చిన్న, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొమ్మతోటి సుధాకర్, జొన్నలగడ్డ సామేలు సలోమి పాల్గొన్నారు.

## వైసీపీ దుష్ప్రచారాలను ప్రజలెవరూ నమ్మొద్దు.. జూన్ 12 నాటికే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ

**వినుకొండ,మే 25,(మనసులో మాట)**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న అసత్య ఆరోపణలను, సోషల్ మీడియా దుష్ప్రచారాలను ప్రజలెవరూ నమ్మవద్దని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు, ముఖ్యంగా విద్యార్థుల స్కూల్ కిట్ల ('సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్లు) పంపిణీ విషయంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు,

అధికారం కోల్పోయిన నాటి నుంచి జగన్ మోహన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులు తప్పుడు కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు,

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణానికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే,అది చూసి ఓర్వలేక వైసీపీ నేతలు స్కూల్ కిట్లపై కావాలనే కుట్రపూరిత ప్రచారం చేస్తున్నారని జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు, అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, ముడి చమురు, గ్యాస్ కొరత కారణంగా స్కూల్ కిట్లకు సంబంధించిన ముడిసరుకుల రవాణాకు అంతరాయం ఏర్పడిందని ఆయన వివరించారు,దీనివల్ల యూనిఫాం, బూట్లు, బ్యాగుల తయారీకి అవసరమైన ఫైబర్, ఇతర మెటీరియల్స్ ధరలు పెరగడంతో పాటు సరఫరాలో కొంత అంతర్జాతీయంగా ఆలస్యం జరిగిందని, అంతేకానీ కిట్ల పంపిణీని ప్రభుత్వం ఎక్కడా రద్దు చేయలేదని స్పష్టం చేశారు,



గత వైసీపీ ప్రభుత్వం టెండర్ల ప్రక్రియలో చేసిన అవినీతి, నాణ్యతా లోపాలను సరిదిద్ది, విద్యార్థులకు అత్యంత నాణ్యమైన వస్తువులను అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం అన్నింటినీ పునఃసమీక్షించిందని తెలిపారు,

జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పక్కాగా అందుతాయని, మిగిలిన యూనిఫాం, బూట్లు, బ్యాగులను కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేసేందుకు అధికారులు తయారీ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని వెల్లడించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను తాము ఇప్పుడిప్పుడే దారిలోకి తెస్తుంటే, దానిని కూడా రాజకీయం చేయడం జగన్ వంకరబుద్ధికి నిదర్శనమని, ఆయన ఆలోచనలన్నీ ఎప్పుడూ వంకర మార్గంలోనే ఉంటాయని విమర్శించారు,

ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీకి ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక అర్హత లేదన్నారు. జగన్ అండ్ కో ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులే వారికి సమాధానం చెబుతాయని, తప్పుడు ప్రచారాలతో రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని చూస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జీవీ ఆంజనేయులు హెచ్చరించారు.

## గుంటూరులో టీడీపీ జోనల్ సమన్వయ సమావేశం

- **బి.టి. నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన పల్నాడు జిల్లా నేతలు**

**నరసరావుపేట మే 25 (మనసులో మాట)::**



తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా సోమవారం గుంటూరులో జోనల్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జోనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ బెందుల తిరుమల నాయుడు (బి.టి. నాయుడు), టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు జాన్ సైదా, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పెదకూరపాడు సత్తనపల్లి పిడుగురాళ్ల ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. బాపట్ల, నరసరావుపేట పార్లమెంటరీ జిల్లాల బాధ్యులుగా ఉన్న ఎమ్మెల్సీ బెందుల తిరుమల నాయుడు సమావేశం అనంతరం నరసరావుపేట పార్లమెంటు పరిధిలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. డిజిటల్ మహానాడు ఏర్పాట్లు గురించి,నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితి, క్షేత్రస్థాయి కేడర్ క్రియాశీలత, బూత్ కమిటీల బలోపేతం, ప్రజా సమస్యలపై పార్టీ కార్యాచరణ వంటి అంశాలపై నేతల నుంచి వివరాలు తెలుసుకున్నారు. టీడీపీ అధిష్టానం 2026 ఏప్రిల్ 15న ఎమ్మెల్సీ బెందుల తిరుమల నాయుడును జోనల్ కోఆర్డినేటర్‌గా నియమించింది. 2026 ఏప్రిల్ 29న మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. 2026 మే 12న పార్టీ ఆదేశాల మేరకు బాపట్ల, నరసరావుపేట పార్లమెంటరీ జిల్లాల బాధ్యతలను ఆయనకు అప్పగించారు. అప్పటి నుంచి గుంటూరు జిల్లా పరిధిలో పార్టీ వ్యవహారాలపై, ముఖ్యంగా తన పరిధిలోని రెండు పార్లమెంటరీ జిల్లాల్లో నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ బి.టి. నాయుడు చురుగ్గా వ్యవహరిస్తున్నారు.

## వార్డులకు విభజన అభ్యంతరాలపై అర్జీలు స్వీకరణ

**తెనాలి మే25మనసులో మాట**

తెనాలి పుర పాలక సంఘము నందు గల ప్రస్తుత 40 వార్డు లలో 52 వార్డులుగా పునర్ విభజనకు పుర పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసియున్నందున తదుపరి సర్క్యులర్ ఆర్. సి.నెం: 13032/ 2 / 2026/ H12,ఏప్రిల్ 1వ తేదీ షెడ్యూల్ ప్రకారము ఈనెల 17తేదీ వరకు నిబంధనల ప్రకారము వార్డు బౌండరీస్, మ్యాప్స్, వార్డుల పునర్విభజన కోసం జారీచేసిన ప్రతులను మున్సిపల్ కార్యాలయము,అన్ని ప్రభుత్వం కార్యాలయములలో వుంచి ప్రజలు, ప్రజాప్రతినిధుల వద్ద నుండి అభ్యంతరములు, సూచనలు స్వీకరించుట కొరకు ఉంచడమైనదని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.దీనిపై ఈనెల 18 తేదీ నుండి నుండి 24 వ తేదీ వరకు 10 అర్జీలు వార్డుల పునర్విభజన పై ఈ కార్యాలయనికి అందాయని,ఈ విన్నపాల పై నిబంధనల ప్రకారము చర్యలు చేపట్ట బడునని కమిషనర్ తెలిపారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ను రద్దు చేయడాని విరమించుకోవాలి

**రేపల్లె మే 25మనసులోమాట**

బాపట్ల జిల్లాలో మత ప్రాతిపదికన పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు నిర్ణయంవిరమించుకోవాలిని...దళిత క్రైస్తవులా హక్కులను హరించే చర్యలను ప్రభుత్వం అడ్డుకోవాలి,పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ ను పునరుద్ధరణ చేయాలి... దళిత,ప్రజాసంఘాలు నల్ల బ్యానర్ రిబ్బన్లతో అంబేద్కర్ బొమ్మ ముందు నిరసన* రేపల్లె పట్టణంలో తాలూకా వద్ద అంబేద్కర్ బొమ్మ వద్ద నల్ల బ్యానర్,నల్ల రిబ్బన్లుతో దళిత,ప్రజా సంఘాలు నిరసన తెలిపారు,ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాలు,వామపక్ష పార్టీలా నాయకులు దారం.సాంబశివరావు, డి.రమేష్ రామ్ జి, సిహెచ్.మణిలాల్,నల్లూరి.కిషోర్ బాబు,ఎం. పూర్ణచంద్ర రావు,పి.హానోక్ తదితరులు మాట్లాడుతూ ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని,చింతాడ ఆనంద్కు ఎస్సీ ధ్రువపత్రం కొనసాగించాలనీ డిమాండ్ చేశారు, రాజ్యాంగం మత స్వేచ్ఛ కల్పించింది, ఎవరికి ఇష్టం వచ్చిన మతాన్ని వాళ్ళ ఆచరించవచ్చు ఉన్నప్పటికీ,రాష్ట్రంలో




దళిత పాస్టర్ల ఎస్సీ కుల ధ్రువపత్రాలను రద్దుచేయాలంటూ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం,ఇది రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి విరుద్ధమైన చర్య మతం మారినా కులం మారదనే సామాజిక వాస్తవాన్ని విస్మరించి,దళిత క్రైస్తవుల హక్కులను హరించేందుకు జరుగుతున్న కుట్రలను తీవ్రంగా ఖండించారు, శతాబ్దాలుగా అణచివేత,అంటరానితనం,సామాజిక వివక్షను అనుభవించిన దళితులు ఏ మతాన్ని స్వీకరించినా వారి సామాజిక పరిస్థితి మారదదు,1950 ప్రీసిడెన్షియల్ ఆర్డర్ రద్దు చేసి దళిత క్రైస్తవులకు మత స్వేచ్ఛకల్పించాలి,కులవివక్ష,అవమానాలు, దాడులు,అత్యాచారాలు,హత్యలు,సామాజిక బహిష్కరణలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో దళిత పాస్టర్లను లక్ష్యంగా చేసుకుని వారి ఎస్సీ ధ్రువపత్రాలను రద్దు చేయాలని డిమాండ్ చేయడం అన్యాయం అమానుషం,దళిత క్రైస్తవులకు రాజ్యాంగ బద్ధ హక్కులు కల్పించాల్సింది పోయి,వారిపై కోర్టు వ్యాజ్యాల పేరుతో వేధింపులు చేయడం వెనుక మనువాద శక్తుల కుట్ర దాగి ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి.రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సామాజిక విభేదాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం దురదృష్టకరం,సమాజంలో విద్వేషాలు పెంచే ఇటువంటి చర్యలనుప్రజాస్వామ్యవాదులు,లౌకికవాదులు, సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ ఖండించాలి,దళిత పాస్టర్లపై జరుగుతున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలి,ఎస్సీ ధ్రువపత్రాల రద్దు పేరుతో దళిత క్రైస్తవుల హక్కులను హరించే చర్యలను ప్రభుత్వం అడ్డుకోవాలి,దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చి పూర్తి రాజ్యాంగ హక్కులు కల్పించాలి,మతం పేరుతో దళితుల మధ్య చిచ్చుపెట్టే కుట్రలను తిప్పికొట్టాలి,పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు నిర్ణయాన్ని వెంటనే పునఃపరిశీలించి న్యాయం చేయాలి.సామాజిక న్యాయం,సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం దళిత పాస్టర్లకు న్యాయం చేయాలని,మతోన్మాద రాజకీయ కుట్రలను ప్రజలంతా ఐక్యంగా ప్రతిఘటించాలి, ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీస మైక్య,ఎమ్మార్పీఎస్,జై భీమ్ పార్టీ, సిపిఎం,సిపిఐ,రేపల్లె బార్ అసోసియేషన్,పాస్టర్స్ అసోసియేషన్, నుండి న్యాయవాదులు తదితర దళిత ప్రజాసంఘాల నుండి పి.నాగాంజనేయులు,జులుకంటి.బుజ్జి జకరయ్య,సురేష్,ప్రకాష్,కెవి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే లెక్కలు మార్చిన బ్యాంక్ అధికారులు?

- **బాపట్ల తమిళనాడు మర్చంటైల్ బ్యాంక్ ముందు బాధితుల ఆందోళన**
- **రూ. 15 లక్షల లోన్‌కు రూ. 22 లక్షలు కట్టినా తీరని బాకీ**
- **ఖాతాలో అదనంగా రూ. 3.51 లక్షలు చేర్చారని బాధితుల కన్నీరు**

**బాపట్ల మే 25(మనసులో మాట )::**

తమిళనాడు మర్చంటైల్ బ్యాంక్ యాజమాన్యం తమను తీవ్రంగా మోసం చేస్తోందని, రాత్రికి రాత్రే లోన్ ఖాతాలో లక్షలాది రూపాయల అదనపు మొత్తాన్ని చూపిస్తూ మానసిక వేధింపులకు గురిచేస్తోందని ఒకే కుటుంబానికి చెందిన బాధితులు సోమవారం బాపట్ల బ్యాంక్ శాఖ ఎదుట ప్లకార్డులతో నిరసనకు దిగారు. బాపట్లకు చెందిన సదరు కుటుంబం 2021వ సంవత్సరంలో ఈ బ్యాంక్ నుండి రూ. 15 లక్షల హౌసింగ్ లోన్ తీసుకున్నారు. నెలకు రూ. 12,800 చొప్పున 64 నెలల పాటు దాదాపు రూ. 8 లక్షల వరకు ఈఎంఐ రూపంలో సక్రమంగా చెల్లించారు. అయితే, మధ్యలో కరోనా మహమ్మారి కారణంగా కుటుంబంలో ఒకరు తీవ్ర అనారోగ్యానికి గురై, కిడ్నీలు ఫెయిల్ అవ్వడంతో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఆ తర్వాత 2022లో ఆయన మరణించారు. ఈ విషయాన్ని వారు అప్పట్లోనే బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత కూడా కుటుంబ సభ్యులు ఎంతో కష్టపడి ప్రతి నెలా లోన్ వాయిదాలు కడుతూనే వచ్చారు. మే 2026 నాటికి తమ లోన్ ఎంత మిగిలి ఉందో చెప్పాలని బాధితులు బ్యాంకు మేనేజర్‌ను కోరగా రూ. 14,11,038 లోన్ బాకీ మరియు రూ. 38,000 డ్యూస్ ఉన్నట్లు సమాచారం ఇచ్చారు. లోన్ పూర్తిగా క్లియర్ చేసి తమ ఒరిజినల్ డాక్యుమెంట్లు వెనక్కి తీసుకోవాలనే ఉద్దేశంతో, బాధితులు బంధువుల దగ్గర తలా కొంత అప్పు చేసి, మే 13న మొత్తం రూ. 15 లక్షలకు పైగా నగదును బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఆ రోజు నాటికి వారి లోన్ ఖాతాలో కేవలం రూ. 46,780 మాత్రమే బ్యాలెన్స్ చూపించింది. అయితే, లోన్ క్లియర్ అయిపోయిందని బాధితులు సంతోషించే లోపే, మే 14 మరియు 15 తేదీల్లో బ్యాంక్ మేనేజర్ రాత్రికి రాత్రే వారి ఖాతాలో మళ్లీ రూ. 3,51,970 అదనపు బాకీని యాడ్ చేశారు. ప్రస్తుతం వారి అకౌంట్‌లో ఇంకా రూ. 3.95 లక్షల పైనే బాకీ ఉన్నట్లు చూపిస్తూ బ్యాంక్ అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. మేము రూ. 15 లక్షల లోన్‌కు గాను ఇప్పటివరకు దాదాపు రూ. 22 లక్షల చిల్లర కట్టేసాము. అయినా సరే ఇంకా రూ. 4 లక్షలు కట్టాలని అడుగుతున్నారు. బ్యాంకు చుట్టూ 1015 రోజులుగా తిరుగుతున్నా ఎవరూ సరిగ్గా స్పందించడం లేదు. ఇంట్లో ఆడవాళ్లం, అనారోగ్యంతో ఉన్నవాళ్లం వచ్చి అడుగుతుంటే కనీసం మనుషులుగా కూడా చూడట్లేదు. రాత్రికి రాత్రే లెక్కలు మార్చేసి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంక్ స్టేట్‌మెంట్లు చేతబూని బ్యాంక్ ముందే బాధితులు నిరసన వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కష్టమర్లను ఇలా మోసం చేయడం సమంజసం కాదని, ఉన్నతాధికారులు మరియు బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ వెంటనే స్పందించి ఈ మోసంపై పూర్తి విచారణ జరిపి తమ ఒరిజినల్ పత్రాలు తమకు అప్పగించేలా న్యాయం చేయాలని కోరుతున్నారు.

# పారాక్వాడ్ పురుగు మందులు అమ్మకాలు నిలిపివేయాలి..ఏవో బ్రహ్మారెడ్డి

**భట్టిప్రోలు మే 25 మనసులో మాట**

పారాక్వాట్ డైక్లోరైడ్ 24 శాతం ఎస్ ఎల్ మరియు దాని అన్ని ఫార్ములేషన్ల పైన అమ్మకం, పంపిణీ మరియు వినియోగం పైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తాత్కాలిక నిషేధం విధించినట్టు మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి తెలిపారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నిషేధం తక్షణమే మే 22 నుంచి అమల్లోనికి వచ్చినట్టు,ప్రచురణ తేదీ నుంచి అరవై రోజుల పాటు అమల్లో ఉంటుందని తెలియచేశారు. నిషేధం సమయంలో ఎవరైనా అమ్మిన ఎడల కీటక నాశన చట్టం 1968 లోని సెక్షన్ 27(1) మరియు సెక్షన్ 3 లోని క్లాజ్ (ఇ)ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మండలం లోని పలు పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు.పారాక్వాట్ డైక్లోరైడ్ స్టాకు ఉన్న వారికి అమ్మకం నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా నిబంధనలు ఉన్న కారణంగా పారాక్వాట్ కొనుగోలు చేయరాదని రైతుల్ని ఆయన కోరారు.


# బీజేపీ మండల అధ్యక్షుడిగా యువనేత రాజశేఖరరెడ్డి నియామకం

**రెంటచింతల మే 25 మనసులో మాట**

స్థానిక యువనేత ఇగుటూరి రాజశేఖరరెడ్డిని భారతీయ జనతా పార్టీ రెంటచింతల మండల అధ్యక్షుడిగా నియమిస్తూ సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేటలోని పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు.ఈ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు ఏలూరి శశికుమార్ అధికారికంగా అందించి అభినందించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రెంటచింతల మండలంలో భారతీయ జనతా పార్టీని గ్రామ గ్రామానికి విస్తరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ బీజేపీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు శశికుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో రెంటచింత మండలంలో బీజేపీ మరింత శక్తిమంతంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గంట విజయభాస్కరరెడ్డి, జాన్ బాబు, జి. నాసరయ్య యాదవ్ పాల్గొనగా స్థానిక నేతలు పుల్లారెడ్డి, మట్టారెడ్డి, వరప్రసాద్, పోలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు నూతన నియామకంపై హర్షణ వ్యక్తం చేశారు.









# 'బయో చెక్ 'ద్వారా డ్రగ్ టెస్ట్

**గురజాల, మే 25 :( మనసులో మాట ):**

సోమవారం గురజా టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది అని సి ఐ భాస్కర్ తెలిపారు పలనాడు ఎస్పీ కృష్ణా రావు ఉత్తర్వులు మేరకు బయో చెక్ అనే డివైస్ సహాయంతో డ్రగ్ రాపిడ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు.ఇందులో ఎవరు డ్రగ్స్ తీసుకున్న చాలా తొందరగా తెలిసిపోయిద్ది అని వారు తెలిపారు.కార్యక్రమం లో వారితో పాటు ఎస్ ఐ వినోద్ మరియు సిబ్బంది వున్నారు.






# మనిషి మానసిక దృఢత్వానికి యోగా కు మించిన సాధన లేదు

**గురజాల, మే 25:(మనసులో మాట ):**

మనిషి యొక్క మానసిక దృఢత్వానికి యోగా కు మించిన సాధన లేదు అని డి ఎస్ పి మల్ల మహేశ్వర రావు అన్నారు. సోమవారం స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు పోలీస్ సిబ్బందికి యోగా సాధన శిభిరం ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి లో మనిషియొక్క ఆలోచన విధానం లో ఎన్నో మార్పులు వచ్చాయి అని ప్రతీ చిన్న విషయాలు కు అసంతృప్తి తో ఉండి మానసిక స్థిరత్వాన్ని కోల్పోతున్నారు అని అన్నారు. వీటి అన్నిటి యోగా చక్కని పరిష్కారం అని ఆయన అన్నారు.యోగా గురువు పోలీస్ సిబ్బంది చేత యోగా సాధన చేయించారు.






# ప్రజల అర్జీల పట్ల పరిష్కారం త్వరితగతిన చేపట్టాలి

- **నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటాను**
- **అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలి**
- **ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండాలి**
- **గుంటూరు నగరపాలక కమిషనర్ కే మయూర అశోక్**

**గుంటూరు, మే 25 ( మనసులో మాట)**

ప్రజల నుండి అందే అర్జీల పరిష్కారం పట్ల అధికారులు త్వరితగతిన స్పందించాలని, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రతి గురువారం పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కార పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్విస్తామన్నారు. కేవలం కాగితాల మీద లేదా ఆన్‌లైన్ రికార్డుల్లో అర్జీలను పరిష్కరించినట్లు చూపడం సరికాదని, క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారు సంతృప్తి చెందేలా పనులు జరగాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలన్నారు. అర్జీల్లో ఏదైనా సమస్య పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

పిజిఆర్ఎస్ ద్వారా 45 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 13, ఇంజినీరింగ్ విభాగం 13, రెవెన్యూ విభాగం 16, ప్రజారోగ్య విభాగం 1, అకౌంట్స్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో, అదనపు కమిషనర్ (ఇంచార్జి)జి .సాంబశివరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ జి. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ లు, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

# నూజెండ్ల, అయినవోలులో 'మహానాడు' ఏర్పాట్ల పరిశీలన

**వినుకొండ, మే 25,(మనసులో మాట)**



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే 'మహానాడు' వేడుకలను పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మే 27, 28 తేదీల్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జయంతిని పురస్కరించుకుని ఈ ఏడాది మహానాడును క్లస్టర్ల వారీగా "హైబ్రిడ్ విధానం "లో నిర్వహిస్తున్నారు.

ఇందులో భాగంగా క్లస్టర్ 12 పరిధిలోని గ్రామాలకు అయినవోలు గ్రామంలో, క్లస్టర్ 13 పరిధిలోని గ్రామాలకు నూజెండ్ల గ్రామంలో మహానాడు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లోని మహానాడు నిర్వహణ వేదికలను, ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు

ఈ సందర్భంగా మీసాల మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. సమాజమే దేవాలయంప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ల సమర్థవంతమైన నాయకత్వంలో పసుపు దళానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ధీమా వ్యక్తం చేశారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గారి ఆదేశాలు మేరకు ఈ మహానాడు వేడుకలను క్లస్టర్ల పరిధిలోని ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని కోరారు.

**క్లస్టర్ 12 పరిధిలోని గ్రామాలు...**

12వ క్లస్టర్ పరిధిలోని మహానాడు కార్యక్రమాలను అయినవోలు గ్రామంలో నిర్వహించనున్నారు. దీని పరిధిలోకి ఐనవోలు, చెరువు కొమ్ము పాలెం, జడ్డవారి పాలెం, భూమయ పాలెం, ముక్కెల్లపాడు, మూర్తిజాపురం, చింతల చెరువు, నాగిరెడ్డి పల్లి, గ్రామాలు వస్తాయి.

**క్లస్టర్ 13 పరిధిలోని గ్రామాలు....**

13 వ క్లస్టర్ పరిధిలోని మహానాడు కార్యక్రమాలను నూజెండ్ల గ్రామంలో నిర్వహించనున్నారు. దీని పరిధిలోకి నూజండ్ల, పుచ్చనూతల పంచాయతీ, తలార్లపల్లి, మరెళ్లవరపాలెం, గురప నాయుణిపాలెం, ములకలూరు, పువ్వాడ త్రిపురాపురం, ఉప్పలపాడు తదితర గ్రామాలు వస్తాయి. ఈ కార్యక్రమంలో నూజెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంగినేని బాబు నూజెండ్ల సొసైటీ అధ్యక్షులు నూజెండ్ల క్లస్టర్ ఇంచార్జి బచ్చు అంజిరెడ్డి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, లగడపాటి సూరిబాబు బేతంపూడి చిరంజీవి గంగినేని చంద్ర బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్న విద్యుత్ శాఖ వారు పట్టించుకోరా?

**కారంపూడి, మే 25, ( పల్నాడు జిల్లా ) మనసులో మాట :-**




మండల కేంద్రమైన కారంపూడిలో విద్యుత్ హై టెన్షన్ లైన్ పాత 66 కే.వి ప్రస్తుతం 33 కెవి లైనుగా వాడుతున్న హై టెన్షన్ లైను ప్రస్తుతం కారంపూడి పట్టణంలోని మాచర్ల రోడ్ లో గల ఎస్సీ కాలనీలో ఇండ్ల మధ్యలో ఉండి, గతంలో 66 కే.వి లైన్ గా వేసిన లైన్ కు ఒక్కొక్క తీగకు ఆరు డిస్కులు వేసి అప్పట్లో లైన్ లాగడం జరిగింది. కాలక్రమేనా విద్యుత్ శాఖలో అభివృద్ధి పనులు కొనసాగుతూ ఎక్కడికక్కడ 132 కెవి సబ్ స్టేషన్ లు స్థాపించటంతో 66 కేవీ స్థానే 33 కెవి సామర్థ్యం గా ఈ లైన్ ను మార్చటంతో ఆరు డిస్కిల్స్ లో మూడు డిస్కస్ తొలగించి,ప్రస్తుతం ఈ లైను 33 కేవీ లైన్ గా కొనసాగిస్తున్నారు. గతంలో విజయవాడ గుణదల నుండి మాచర్ల వరకు ఈ లైన్ ను వేయటం జరిగిందని,అప్పట్లో ఈ లైన్ మధ్యలోనే అవసరమైన చోట 66/11 కేవీ ట్రాన్స్ఫార్మర్స్ ను ఏర్పాటు చేసి అప్పట్లో కరెంటు ఇచ్చేవారు. కానీ మారుతున్న కాలానుగుణంగా 66 పోయి 33 కెవి లైన్ గా మారిన తర్వాత దీనిని పిడుగురాళ్ల నుండి మాచర్ల వరకు ఉపయోగించుకునేవారు. ఇప్పుడు కారంపూడి లో కూడా 132/33 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయటంతో కారంపూడిలో పిడుగురాళ్ల నుండి వచ్చే 33 కెవి లైన్ ను అత్యవసర లైన్ గా ఉపయోగించుకునే నిమిత్తం కారంపూడి 33/11 కె.వి సబ్ స్టేషన్ లో స్టాండ్ బై గా ఉంచారు. అయితే ఈ లైను కారంపూడి గ్రామంలో ఇళ్ళ మీదగాను , ఇళ్ల మధ్యలోనూ అతి తక్కువ ఎత్తులో ఉండటం వలన, క్రాసారాలు వెడల్పుగా ఉండి డిస్కిల్స్ తో క్రిందకు వేలాడుతూ ఉంటం వలన, ఈ లైన్ వెళ్తున్న ప్రాంతమంతా కూడా నూతనంగా కట్టుకునే ఇళ్లకు ఇబ్బందికరంగాను, అపాయకరంగానూ ఉండటం వలన, అనేకసార్లు అనేకమంది దీని షాక్ కి గురై చావు బతుకుల మధ్య కొట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. హై టెన్షన్ లైన్స్ గ్రామాలలో , పట్టణాలలో ఇండ్లపైగా వెళుతున్న వాటిని తొలగించి వాటిని ఆల్టర్నేటివ్గా లైన్లు వేసి ప్రమాదాలను అరికట్టాలని అప్పటి చైర్మన్ 2008లో ఆదేశాలు ఇచ్చిన, కారంపూడి మండలంలో మాత్రం పనిచేసిన అధికారులు ఇవేమీ పట్టించుకోకుండా మాకెందుకని తప్పించుకోవడంతో ఇక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని కాలనీవాసులు కారంపూడి పట్టణవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలోనే ఇద్దరికీ ఈ హై టెన్షన్ లైన్ వల్ల ఒళ్ళు కాలగా ఒకరు అవిటితనంతో బయట పడగా, ఇంకొకరు హాస్పిటల్ లో పోరాటం చేసి మరణించడం జరిగిందని, ఎంతమందికి ప్రమాదాలు జరిగిన, ఎంతమంది చనిపోయిన గతంలో కారంపూడి లో విధులను నిర్వహించిన విద్యుత్ అధికారులు మాకెందుకులే అని పట్టించుకోకపోవడంతో ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటివరకు అంచనా వ్యయం ఎక్కువ అవుతుందని కూడా కొంతమంది అధికారులు దీనిపై శ్రద్ధ చూపించకుండా ఉండటాన్ని కూడా కారణం ఇదే. అయితే ఇప్పుడు పిడుగురాళ్ల 33 కెవి లైన్ నుండి గాదెవారి పల్లి 33/ 11 కెవి సబ్ స్టేషన్ కు దాచేపల్లి రోడ్డు లో ట్యాప్ చేసినందున ఇప్పుడు అంచనా వ్యయం కూడా ఎక్కువగా ఉండదు. కారంపూడి 33/ 11 కెవి సబ్ స్టేషన్ నుండి దాచేపల్లి రోడ్డు లోని 33/ 11 కెవి గాదవారిపల్లి లైను వద్దకు షుమారుగా 20 నుండి 25 స్తంభాలు వేస్తే 33 కెవి పిడుగురాళ్ల లైను కారంపూడి సబ్ స్టేషన్ లోకి వచ్చి స్టాండ్ బై సప్లై గా ఉంటుంది. ఇలా చేసినందువలన దాచేపల్లి రోడ్ వద్ద నుండి కారంపూడి 33/ 11 కెవి సబ్ స్టేషన్ వద్దకు వచ్చే 33 కెవి పిడుగురాళ్ల లైను ఐడిల్ అవుతుంది కాబట్టి ఇళ్ల మధ్యలో నుండి ఎస్సీ కాలనీలో నుండి వచ్చే ప్రమాద భరితంగా ఉన్న ఈ లైన్ ను తొలగించవచ్చు. కాబట్టి ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి మా కాలనీలో ప్రమాద భరితంగా, ప్రాణాంతకంగా ఉన్న ఈ 33 కెవి పిడుగురాళ్ల లైన్ ను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కారంపూడి పట్టణ ప్రజలు ,ఎస్సీ కాలనీవాసులు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను, సి పి డి సి ఎల్ చైర్మన్ ని కోరుతున్నారు. ఇలా ఈ లైన్ తీసేయడం వలన మా ఎస్సీ కాలనీ వాసుల ప్రాణాలను కాపాడిన వారవుతారని, ఉన్నతాధికారులు స్పందించి ఈ లైన్ ను తొలగించవలసిందిగా కోరుతున్నారు.



# పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవాలలో పాల్గొన్న ప్రతిపాటి

**చిలకలూరిపేటమే 25 మనసులో మాట**

పట్టణంలోని, బొందిలిపాలెం ,ఓగేరువాగు రోడ్డు నందు వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం నందు శ్రీ పోలేరమ్మ తల్లి ద్వాదశ జాతర మహోత్సవాలలో భాగంగా అమ్మవారికి ఆలయ కమిటీ వారు నిర్వహించిన పంచామృత అభిషేకములు, కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుపాల్గొని, అమ్మవారి నగరోత్సవాన్ని ప్రారంభించి, తీర్థప్రసాదాలు స్వీకరించరు.

# ఆన్‌లైన్ మహానాడుకు నియోజకవర్గంలో భారీ ఏర్పాట్లు

**చీరాల మే 25 ( మనసులో మాట)**

నెల్లూరులో నిర్వహించే తెలుగుదేశం పార్టీ ఆన్లైన్ మహానాడుకు భారీ ఏర్పాట్లు చేసినట్లు శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. సోమవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు , 10 క్లస్టర్ ఇన్చార్జ్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడారు.

ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అమలవుతున్న "నా దేశం నా బాధ్యత" ఇంధన పొదుపు సంస్కరణల్లో భాగంగా ఈ ఏడాది మే 27, 28 తేదీల్లో జరగాల్సిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహానాడు కార్యక్రమాన్ని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో, ఆన్‌లైన్ లో జరిగినప్పటికీ కార్యకర్తల్లో ఎక్కడా నిరుత్సాహం కలగకుండా, గత మహానాడుల కంటే మిన్నగా చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో దీనిని విజయవంతం చేయడానికి శాసనసభ్యులు మాలకొండయ్య పక్కా ప్రణాళికలతో నడుం బిగించారు. అంతేకాకుండా మండల పార్టీ అధ్యక్షులు , 10 క్లస్టర్ ఇన్చార్జ్ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

**ప్రతి క్లస్టర్‌లోనూ భారీ స్క్రీన్లు - పండగ వాతావరణం:**

"తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ప్రతి ఏటా జరిగే మహానాడు అంటే ఒక పెద్ద పండగని, ఆ పండగ ఆనందం కార్యకర్తలకు ఏమాత్రం దూరం కాకూడదని" స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ప్రసారమయ్యే మహానాడు డిజిటల్ కార్యక్రమాలను నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్ పరిధిలోనూ భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాల ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**కార్యకర్తలకు అతిథి మర్యాదలు - భోజన వసతులు:**

ఆన్‌లైన్‌మహానాడులైవ్‌టెలికాస్ట్‌కేంద్రాలకు తరలివచ్చే పార్టీ శ్రేణులకు, అభిమానులకు గతంలో తిరుపతి, రాజమండ్రి, కడప మహానాడులను తలపించే విధంగానే ప్రత్యేకమైన వంటకాలతో కూడిన ఆత్మీయ భోజన సదుపాయాలు మరియు చల్లని మజ్జిగతో పాటు తాగునీటి ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించారు. ప్రస్తుత వేసవి తీవ్రత మరియు ఎండ తాపాన్ని దృష్టిలో ఉంచుకుని లైవ్ కేంద్రాల వద్ద చల్లని మజ్జిగ,ఓఆర్ఎస్ప్యాకెట్లుఅందుబాటులో ఉంచాలని, షెడ్స్ ,మరియు కూలర్ల ఏర్పాటు వంటి ముందస్తు జాగ్రత్తలు పక్కాగా తీసుకోవాలని స్పష్టంచేశారు.





# మహానాడు సన్నాహక సమావేశం

**నాదెండ్ల మే 25, మనసులోమాట,**

చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు మహానాడు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది . నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో. మాన్యశ్రీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం మహానాడు డిజిటల్ మహానాడుగా మార్చి ప్రతి క్లస్టర్లో స్క్రీన్ ఏర్పాటు చేసి ఆ స్క్రీన్ వద్ద మహానాడుని వీక్షించవలసిందిగా తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ఆదేశానుసారం క్లస్టర్ వన్ సాతులూరు గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని కావున క్లస్టర్ వన్ సంబంధించిన గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ 27 28 సాతులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మహానాడు వేదిక వద్దకు చేరుకోవాల్సిందిగా కోరారు అలానే క్లస్టర్ 2 సంబంధించిన అన్ని గ్రామాల నాయకులు నాదెండ్ల మండలంలోని నాదెండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సాయిబాబా గుడి వద్ద గల సమావేశమునకు హాజరు కావలసిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండలం అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## మాచర్లను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు. మున్సిపల్ కమిషనర్ వేణుబాబు



**మాచర్ల. మే 25 (మనసులో మాట):** మాచర్ల పురపాలక సంఘం పరిధిలో అన్ని వార్డుల లో క్లీన్ సీప్ కార్యక్రమాన్ని అమలు చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. సోమవారం 11వ వార్డులో మురుగు కాలవలో పేరుకుపోయిన చెత్త చేదారాలను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రం గా ఉంచుకోవడంతో పాటు నీరు నిలవ ఉండకుండా చూసుకొని సిబ్బందికి సహకరించాలని కోరారు.

## చేనేతపురిలో పేదల ఇళ్ల స్థలాలపై దొంగ పట్టాల దందా





**వేటపాలెం మనసులో మాట మే 25:**

ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో దొంగ పట్టాలు సృష్టించి అక్రమ విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వేటపాలెం మండలంలో కలకలం రేపుతున్నాయి. ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలను లక్ష్యంగా చేసుకుని కొందరు కేటుగాళ్లు నకిలీ పత్రాలు తయారు చేసి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలో గతంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించింది. అయితే కొందరు లబ్ధిదారులు ఇప్పటికీ ఇళ్లు నిర్మించుకోకపోవడం, మరికొందరు బేస్మెంట్లు మాత్రమే వేసి వదిలేయడంతో ఖాళీ స్థలాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు దుండగులు నకిలీ పట్టాలు, దొంగ స్టాంపులు, ఫేక్ ముద్రలు ఉపయోగించి అక్రమ విక్రయాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి, పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదులు పెరుగుతున్నాయని తెలిసింది. ఇప్పటికే పలువురు బాధితులు అధికారులను ఆశ్రయించినట్లు సమాచారం. ఇటీవల చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని చేనేతపురి కాలనీలో ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అసలైన లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. జిల్లా పోలీసులు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న తరహాలోనే నకిలీ పట్టాలు, దొంగ రిజిస్ట్రేషన్లు, ఫేక్ డాక్యుమెంట్లపై కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. దొంగ పట్టాలు సృష్టించి ప్రజలను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జోక్యం చేసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## జూన్ 1 నుంచి కోటప్పకొండలో ఏఐవైఎఫ్ రాష్ట్ర శిక్షణ తరగతులు

- **కూటమి, కేంద్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేశాయి: ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు**
- **మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు**

**నరసరావుపేట మే 25 (మనసులో మాట):**



అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 5వ తేదీ వరకు కోటప్పకొండలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి యువజన విద్యాసిద్ధాంతికసాంస్కృతిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు నరసరావుపేటలోని సిపిఐ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ అందరికీ విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ నిరంతరం పోరాడుతోందని గుర్తు చేశారు. కోటప్పకొండలో జరగబోయే ఈ ఐదు రోజుల రాష్ట్ర స్థాయి సమ్మేళనానికి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 500 మంది యువతీ యువకులు హాజరవుతున్నారని, వారికి ప్రముఖ అధ్యాపకులతో శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014లో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, గడిచిన 12 ఏళ్ల కాలంలో కనీసం కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా యువతను వంచించిందని సుబ్బారావు విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా నిరుద్యోగులను ఘోరంగా మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు ప్రతి సంవత్సరం 'జాబ్ క్యాలెండర్' ఇస్తామని, ఉద్యోగం ఇవ్వలేకపోతే 'నిరుద్యోగ భృతి' కల్పిస్తామని చెప్పి గద్దెనెక్కిన తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు కూటమి ప్రభుత్వం తక్షణమే ఎన్నికల హామీలను అమలు చేయాలని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు .ఈ శిక్షణ తరగతుల్లో నిరుద్యోగ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువత ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యల పరిష్కారం కోసం యువశక్తంతా కదలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాల సంస్కృతికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.యువతను ఈ మహమ్మారుల బారిన పడకుండా చైతన్యవంతం చేసి, వారిని ఉద్యమ భాగస్వాములను చేసేలా ఏఐవైఎఫ్ సరికొత్త యాక్షన్ ప్లాన్ రూపొందిస్తోందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు నున్న సూర్యనారాయణ,హేమంత్ కుమార్,వై.చందు,కె.విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసు ఛేదించిన పోలీసులు

- **3 సవర్ల బంగారం రికవరీ**
- **అర్బన్ సిఐ పి. రమేష్ ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్**

**చిలకలూరిపేట మే 25 మనసులో మాట:**



పట్టణంలో సంచలనం సృష్టించిన చైన్ స్నాచింగ్ కేసును అర్బన్ పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. అర్బన్ సిఐ పి. రమేష్ పర్యవేక్షణలో ఎస్ఐ సోమేశ్వరరావు, హెజరత్తయ్య మరియు సిబ్బంది కలిసి ఇద్దరు మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి మూడు సవర్ల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. జనవరి 3న చిలకలూరిపేట బ్యాంక్ కాలనీకి చెందిన జయరాం విజయలక్ష్మి అనే మహిళ ఆర్యవైశ్య కళ్యాణ మండపం దర్శనం ముగించుకుని, బంధువైన శ్రీనివాసరావు ద్విచక్ర వాహనంపై బ్యాంక్ కాలనీ మెయిన్ రోడ్డు వద్ద దిగి నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్నారు. ఆ సమయంలో వెనుక నుంచి హెల్మెట్, మాస్క్ ధరించి మోటార్ సైకిల్‌పై వచ్చిన ఒక అపరిచిత వ్యక్తి విజయలక్ష్మి మెడలోని మూడు సవర్ల బంగారు చైన్‌ను లాక్కొని పరారయ్యాడు.

**సిఐ పి. రమేష్ పర్యవేక్షణలో ముమ్మర గాలింపు**

ఈ కేసును సవాల్‌గా తీసుకున్న అర్బన్ సిఐ పి. రమేష్ తక్షణమే రంగంలోకి దిగి, నిందితులను పట్టుకునేందుకు తన పర్యవేక్షణలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. పోలీసుల దర్యాప్తులో షేక్ కృపారావు (A1, ఒంగోలు విజయనగర్ కాలనీ) అనే నిందితుడు ఈ చోరీకి పాల్పడినట్లు తేలింది. ఇతనికి కనిగిరి మండలం చాకిరాల గ్రామానికి చెందిన మల్లెల కొండారెడ్డి (A2) నంబర్ లేని యూనికాన్ మోటార్ సైకిల్‌ను సమకూర్చాడు. దొంగతనం చేసిన అనంతరం ఆ బంగారు చైన్‌ను కనిగిరిలో ఉన్న A2 కొండారెడ్డి వద్ద దాచారు.

**కర్ణాటకలోనూ చోరీలు – బస్టాండ్ వద్ద పక్కా స్కెచ్‌తో అరెస్ట్**

ఆ తర్వాత ఇదే బైక్‌పై నిందితులు కర్ణాటకలోని చిత్రదుర్గ, గౌరిబిదనూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా చైన్ స్నాచింగ్స్ చేయగా, అక్కడ పోలీసులు వీరిని పట్టుకుని జైలుకు పంపారు. ఇటీవల జైలు నుండి విడుదలైన నిందితుల కదలికలపై చిలకలూరిపేట పోలీసులకు ముందస్తు సమాచారం అందింది.దీంతో సిఐ పి. రమేష్ దిశా నిర్దేశంలో అలర్ట్ అయిన ఎస్ఐ మరియు పోలీసు సిబ్బంది.. చిలకలూరిపేట పట్టణ ఆర్టీసీ బస్టాండ్ వద్ద పక్కా నిఘా పెట్టారు. 25వ తేదీ ఉదయం 10:50 గంటల ప్రాంతంలో నిందితులు ఇద్దరినీ విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి చోరీకి గురైన 3 సవర్ల బంగారు గొలుసును రికవరీ చేసి, నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

**ఘనాపాటి దొంగలు.. సిఐ రమేష్ అభినందనలు**

పోలీసు రికార్డుల ప్రకారం నిందితులిద్దరూ భారీ నేర చరిత్ర కలిగిన అంతర్రాష్ట్ర దొంగలు. ఏ 1 కృపారావుపై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కలిపి 36 కేసులు ఉన్నాయి.

ఏ 2 కొండారెడ్డిపై రెండు రాష్ట్రాల్లో కలిపి రికార్డు స్థాయిలో 41 కేసులు నమోదై ఉన్నాయి. ఇంతటి ప్రమాదకరమైన పాత నేరస్థులను చాకచక్యంగా పట్టుకుని, రికవరీ సాధించిన ఎస్ఐని, రికవరీ రసీదులను సిద్ధం చేసిన పోలీస్ సిబ్బందిని అర్బన్ సిఐ పి. రమేష్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసించారు. పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలేది లేదని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు.

# మద్యం బాటిళ్ల స్వాధీనం.. వ్యక్తిపై కేసు నమోదు




**అమరావతి, మే 25 (మనసులో మాట):** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామానికి చెందిన చేకూరి భూపతి రావు అనే వ్యక్తి వద్ద నుంచి సుమారు 45 మద్యం బాటిళ్లను పెదకూరపాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం రాత్రి సుమారు 9.00 గంటల సమయంలో నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు గుర్తించిన పోలీసులు వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పెదకూరపాడు ఎస్సై గిరిబాబు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మరో ఎస్సై అల్లు చిన్నారెడ్డి కూడా పాల్గొన్నారు. అక్రమ మద్యం రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పోలీసులు హెచ్చరించారు.

# అర్ధరాత్రి అగ్నిప్రమాదం.. ఐదు ఎకరాల జామాయిల్ తోట దగ్ధం

**పెదకూరపాడు(అచ్చంపేట), మే 25 (మనసులో మాట):** పెదకూరపాడు మండలం రామాపురం గ్రామంలో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అత్తులూరుకు చెందిన రైతు ఆంజనేయులుకు చెందిన సుమారు ఐదు ఎకరాల జామాయిల్ తోట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. చేతికి వచ్చిన పంట కళ్లముందే బూడిద కావడంతో రైతు కన్నీరుమున్నీరయ్యారు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే తోట మొత్తం కాలిపోవడంతో రైతుకు భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఓటిటి సినిమా ప్రారంభోత్సవం



- **ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొండయ్య**

**చీరాల రూరల్ మే 25: (మనసులో మాట):**

ప్రముఖ డైరెక్టర్ దిలీప్ రాజా ఓ టి టి మూవీ షూటింగ్ సోమవారం రామాపురం అల్లా రిసార్ట్లో ప్రారంభమైంది.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య ఆహ్వానించారు. ఎమ్మెల్యే కొండయ్య క్లాప్ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. తీర ప్రాంతంలో సినిమాల చిత్రీకరణకు అద్భుతమైన లొకేషన్ లు ఉన్నాయన్నారు. షూటింగ్లకు వచ్చే చిత్ర బృందాలకు మరింత సహకారం అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

# పెట్రోల్ బాదుడు.. మళ్లీ పెరిగిన ఇంధన ధరలు




**అచ్చంపేట మే 25 మనసులో మాట:** వరుసగా నాలుగోసారి పెంపు.. సామాన్యులపై మరింత భారము దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. వరుసగా నాలుగోసారి ఆయిల్ కంపెనీలు ధరలను పెంచడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజా పెంపులో లీటరు పెట్రోల్పై రూ.2.84, డీజిల్పై రూ.2.52 వరకు భారమయ్యింది. పెరిగిన ధరలు ఈ రోజు ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి.

# ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో బెల్లంకొండలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటన



**అచ్చంపేట మే 25 మనసులో మాట:** బెల్లంకొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న "100 రోజులు - 100 గ్రామాలు" కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు పార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల నాయకుల ఇళ్లలో జరిగిన కుటుంబ కార్యక్రమాల నేపథ్యంలో ప్రత్యేకంగా వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే, పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నాయకులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే స్పందించి సహాయం అందిస్తానని తెలిపారు. ప్రజలతో మమేకమవుతూ, కార్యకర్తలకు ధైర్యం చెబుతూ ఎమ్మెల్యే కొనసాగిస్తున్న ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు మంచి స్పందన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చీరాలలో NCC విద్యార్థులతో శక్తి టీం అవగాహన సదస్సు



**చీరాల రూరల్ మే 25: (మనసులో మాట)**

బాపట్ల జిల్లా ఐపీఎస్ అధికారి బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల సబ్ డివిజన్ డి.ఎస్.పి పర్యవేక్షణలో శక్తి టీం సభ్యులు సిహెచ్. సునీత, బి. ధనలక్ష్మి చీరాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నరసరావుపేట నుంచి ఎన్ సి సి క్యాంప్‌కు వచ్చి తిరుగు ప్రయాణంలో ఉన్న ఎన్ సి సి విద్యార్థులతో సమావేశమైన శక్తి టీం సభ్యులు, మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో యాప్ ఎలా ఉపయోగపడుతుందో వివరించి, తమతో పాటు తల్లిదండ్రులు, అక్కచెల్లెళ్ల ఫోన్లలో కూడా శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్‌లు, బెట్టింగ్ యాప్‌ల ప్రమాదాలు, ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న మోసాల గురించి విద్యార్థులకు వివరించారు. సెల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి, తల్లిదండ్రుల మాటను గౌరవిస్తూ మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ సిసి విద్యార్థులకు శక్తి టీం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కోడూరు వెంకటేశ్వర్‌రెడ్డి



**నరసరావుపేట మే 25 (మనసులో మాట):**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమితులైన కోడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తన నియామకానికి సహకరించినందుకు గాను గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరియు పంచాయతీరాజ్ విభాగం ద్వారా ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లడానికి కోడూరు వెంకటేశ్వర్‌రెడ్డి కృషి చేయాలని ఆకాంక్షించారు.తనకు అప్పగించిన బాధ్యతలను నమ్మకంతో క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని వెంకటేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ మర్యాదపూర్వక భేటీ మరియు సన్మాన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రొంపిచర్ల మండలం, నరసరావుపేట మండలానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోడూరు వెంకటేశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# తగు జాగ్రత్తలతో వడదెబ్బకు దూరం డాక్టర్ నక్కా సుశాన్ గ్రేస్

**తెనాలి మే25 మనసులోమాట:**



జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతాయని రాష్ట్ర విపత్తు సంస్థ తెలిపిన నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నక్కా సుశాన్ గ్రేస్ తెలిపారు.అధిక వేడి 40 డిగ్రీల నుండి 50 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని, దీని కారణంగా వడదెబ్బ (హీట్ స్ట్రోక్ )వచ్చే ప్రమాదం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక జ్వరం (104°F పైగా), తలనొప్పి, తల తిరగడం , చెమటలు ఆగిపోవడం వాంతులు, మూర్ఛ వంటివి వడదెబ్బ లక్షణాలని అన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు బయట తిరగవద్దని. తగినంత మంచి నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలనీ,తేలికపాటి ఆహారం, పలుచటి,తెల్లటి బట్టలు ధరించాలనీ అన్నారు.. పిల్లలు,వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక తగు జాగ్రత్తల తీసుకోవాలనీ బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ ఉపయోగించాలనీ, కళ్ల కు నల్లటి అద్దాలు ధరించాలని సుచించారు.చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలనీ, గుండె జబ్బులు, మధుమేహం, రక్త పోటు వున్నవారు ఎండలో అసలు తిరుగరాదనీ తెలిపారు. వడదెబ్బ లక్షణాలు కనబడితే వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి,చల్లటి నీటితో శరీరాన్ని తుడవాలనీ, సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలనీ తెలిపారు. ప్రజలు తగు జాగ్రత్తలు, సూచనలను పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.నీటిని కనీసం నాలుగు నుంచి ఐదు లీటర్ల వరకు త్రాగాలని, మజ్జిగ, కొబ్బరి నీళ్లు ,పళ్ల రసాలు, ఓ ఆర్ ఎస్ ద్రావణం ఎక్కువగా తీసుకోవాలనీ సూచించారు.పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారికి ఓ.ఆర్.యస్ ప్యాకెట్లను ముందు జాగ్రత్త చర్యగా పంపిణీ చేయడంజరిగిందని అన్నార.ఈ కార్యక్రమంలో పట్టణ యుఎల్ బి సబ్ యూనిట్ఆఫీసర్ అందె బాలచంద్రమౌళి, సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్,హెల్త్ విజిటర్ ప్రసన్న పుష్పలత, ఫార్మసిస్ట్ ఎ .శిరీష,స్టాఫ్ నర్స్ వి .సునీత,యం.అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ ధనలక్ష్మి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.'

# గ్రామాలకు తరలండి – మాదిగ జాతి విద్యా చైతన్యానికి సిద్ధం కండి





- **40 రోజుల పాటు విద్యా ప్రాముఖ్యత మాసాలుగా క్యాంపెయిన్.**
- **జులై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం.**
- **దొండపాడు గ్రామ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నరసరావుపేట ఇన్చార్జి చిరుగూరి నాగరాజు మాదిగ పిలుపు.**

**నరసరావుపేట మే 25 (మనసులో మాట):**

నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని దొండపాడు గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సంయుక్త ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల గ్రామ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కూచిపూడి రమేష్ మాదిగ, నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి చిరుగూరి నాగరాజు మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలు మన భవిష్యత్తు తరాలకు అందాలంటే మాదిగ బిడ్డలు విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించడంతో పాటు నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మాదిగ సమాజం అత్యధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ చదువుపై సరైన అవగాహన లేకపోవడం, మొదటి తరం విద్యావంతులు తక్కువగా ఉండటం వల్లే నేటికీ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక ఇబ్బందులు చిన్న చిన్న సమస్యల వల్ల మాదిగ విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని కొందరు యువకులు చెడు వ్యసనాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.చదువు ఒక్కటే మన జాతిని విముక్తి వైపు నడిపిస్తుందని హక్కులపై అవగాహన కల్పిస్తుందని పేర్కొన్నారు.మాదిగ విద్యార్థులు, యువత విద్యనే ఆయుధంగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాబోయే 40 రోజుల పాటు విద్యా ప్రాముఖ్యత మాసాలుగా భావించి ఎమ్మార్పీఎస్ శ్రేణులు గ్రామాలకు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు."గో టు విలేజ్" (గ్రామాలకు తరలండి) క్యాంపెయిన్ ద్వారా నిరక్షరాస్యులైన తల్లిదండ్రులను, విద్యార్థులను కలిసి చదువు విశిష్టతను వివరించడమే ప్రధాన కర్తవ్యంగా శ్రమించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. వచ్చే జులై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో నూతన కమిటీలను నియమించి సంస్థను బలోపేతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మన ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆవిర్భావ దినోత్సవం నాడు ప్రతి గ్రామంలోనూ నూతన గద్దె దిమ్మెలను నిర్మించి జాతి ఆత్మగౌరవ పతాకాన్ని ఘనంగా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. దొండపాడు గ్రామంలో జులై 7 జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి గ్రామ నాయకులు సమాయత్తం అవుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బండారు సుధాకర్ మాదిగ, గ్రామ అధ్యక్షులు గురిగింజలు నాగార్జున మాదిగ, ఉపాధ్యక్షులు కొండ్రు మహేష్ మాదిగ, నాయకులు బండారు కోటయ్య మాదిగ, బండారు నాగరాజు మాదిగ, చిలక ఏసుబాబు మాదిగ, బండారు శీను మాదిగ, వంకాయలపాటి విజయ్ మాదిగ,మంద రాజా మాదిగ, బండారు పెద్దోడు మాదిగ, బండారు ఏసుబాబు మాదిగ, బండారు మరిబాబు మాదిగ తదితర గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖజ్జాయం విజయలక్ష్మికి స్వర్ణ మహానంది పురస్కారం



- **పురస్కారం అందుకుంటున్న విజయలక్ష్మి**

**వినుకొండ, మే 25,(మనసులో మాట):**

హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం నందు జరిగిన విశ్వజనని ఫౌండేషన్ వారి 4వ వార్షికోత్సవం సందర్భంగా సేవా రంగంలో ఎన్నో సంవత్సరాలుగా వివిధ సేవా సంస్థలలో సేవలను అందిస్తున్న వినుకొండ పట్టణానికి చెందిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ ఖజ్జాయం విజయలక్ష్మి సుబ్బారావు ,స్వర్ణ మహానంది పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు,ఈ సందర్భంగా విశ్వజనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొగ్గారపు బ్రహ్మానందం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా విశ్వజనని ఫౌండేషన్ ద్వారా సమాజంలో వివిధ రంగాలలో సేవలను అందిస్తున్న పలువురికి అవార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు, అదే విధంగా ఈ ఏడాది కూడా వివిధ రంగాలలోని పలువురు ప్రముఖులకు అవార్డులను అందజేశామని సేవారంగాల లో రెండు దశాబ్దాలుగా వివిధ సంఘాలలో సేవా సంస్థలలో చురుకుగా పాల్గొంటూ సేవలను అందిస్తున్న ఖజ్జాయం విజయలక్ష్మి ని కూడా ఈ యొక్క పురస్కారానికి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. స్వర్ణ మహానంది పురస్కారాన్ని సినీనటులు పృథ్వీరాజ్, గీతా సింగ్,గౌతమ్ రాజు, పసుమర్తి మల్లికార్జునరావు, బత్తుల మురళి , ఇతర ప్రముఖుల చేతుల మీదగా అందజేయడం జరిగింది.

# చిలకలూరిపేట...ప్లాస్టిక్ గోదాములో భారీ అగ్నిప్రమాదం



**చిలకలూరిపేట రూరల్ మే 25 మనసులో మాట:**

చిలకలూరిపేట మండలం వేలూరు సమీపంలో ప్లాస్టిక్ గోదాములో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గోదాములో సడన్గా మంటలు వ్యాపించాయని, భయభ్రాంతులకు గురయ్యామని తెలిపారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించామని, ఫైరింజన్లతో మంటలను అదుపు చేస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన గోదాము సమీపంలో నివాస గృహాలు ఉండేసరికి స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు.

# ప్రజలపై మరోసారి భారాన్ని మోపిన కేంద్ర ప్రభుత్వం

## వైఎస్ఆర్సిపి నాయకులు నాగరాజు

- **15 రోజుల్లో దేశ ప్రజలపై పెట్రోలు, డీజిల్ పై ఏడు రూపాయలు భారం.**

**కారంపూడి, మే 25,( పలనాడు జిల్లా) మనసులోమాట :**



దేశ ప్రజలు ఊహించినట్లుగానే ఐదు రాష్ట్రాల ఎన్నికలు కాగానే కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరిసే విధంగా పెట్రోలియం ఉత్పత్తులపై తమ ప్రతాపం చూపిస్తూ సోమవారం నుండి అమల్లోకి వచ్చే విధంగా పెట్రోలు, డీజిల్ పై 2,70 పైసలు వరకు పెంచి, మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం తమ ప్రతాపాన్ని చూపించిందని కారంపూడి మండల వైఎస్ఆర్సిపి నాయకులు బొగ్గవరపు నాగరాజు విమర్శించారు.మాది సంక్షేమ ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపడమే కానీ తగ్గించిన దాఖలాలు లేవని విమర్శించారు. సంక్షేమ,రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయదారులు వ్యవసాయం కోసం ఉపయోగించే ట్రాక్టర్లకు, మరియు ఇతర సామగ్రికి ఉపయోగించే డీజిల్ను సైతం 15 రోజుల్లో ఏడు రూపాయల వరకు పెంచిన కేంద్ర ప్రభుత్వం ఏ రైతును బాగు చేసిందని విమర్శించారు. దేశ రాజదాని ఢిల్లీ వద్ద రైతులు చలనక, వాననక, ఎండనక ప్రాణాలను సైతం లెక్కచేయక, ప్రాణాలను ఫణంగా పెట్టి ధర్నా కార్యక్రమం నిర్వహించిన రైతులు ప్రాణాలు కోల్పోయిన కనికరించని ఎన్డీఏ ప్రభుత్వం, బాదుడే బాదుడు కార్యక్రమాన్ని పెట్టుకొని ప్రజలపై తమ ప్రతాపాన్ని చూపిస్తూ నిత్యం సామాన్యుడి వద్ద నుండి ప్రధానమంత్రి వరకు, రైతు కూలీ నుండి రైతులు, రైతుల అనుబంధ వాహనాలకు సైతం ఉపయోగించే పెట్రోలు, డీజిల్ పై రేట్లు పెంచుతూ ప్రజలపై భారాన్ని మోపుతున్నారని అన్నారు. ప్రకటనలు చూస్తే గ్యాస్ గాని పెట్రోల్, డీజిల్ గాని కొరత లేదని సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని చెప్పుకుంటూ సామాన్య మధ్యతరగతి ప్రజలను ఆర్థికంగా కృంగదీసే విధంగా పెట్రోల్ డీజిల్ పై రేట్లు పెంచడంతో, రవాణా చార్జీలు పెరగి,సామాన్యుడు కూరగాయలు , పండ్లు ఉప్పు పప్పు అన్నింటి పైన రవాణా ఛార్జిల భారం పడి జీవనం సతమతమవుతుందని పేద ప్రజలు వాపోతున్న పట్టించుకోని, కేంద్ర ప్రభుత్వం మరొకసారి పెట్రోల్, డీజిల్ పై రేట్లు పెంచిందని విమర్శించారు. ఎక్కడో పచ్చిమాస్యాలో యుద్ధం జరుగుతుందని ఇక్కడ ఇండియాలో తమ ఇష్టం వచ్చిన రీతిలో రేట్లు పెంచడం ఎన్డీఏ ప్రభుత్వ దివాలా కోరుతనం బయటపడుతుందని అన్నారు. అమెరికా ఇరాన్ యుద్ధం తాత్కాలికంగా ముగిసిందని, హార్మోజ్ జల సంధి ఇరాన్ తెరవబోతుందని అంతర్జాతీయ దిన పత్రికలు ప్రచురిస్తున్న తరుణంలో, పెట్రోలు డీజిల్ పై రేట్లు పెంచి పేదా మధ్య తరగతి వారిని ఆర్థిక బాధలకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలపై భారమోపుకుంటూ వస్తూ బడా బాబులు మాత్రం వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తూ ఆ ఆర్థిక లోటును పూడ్చిందుకు ఈ విధంగా రేట్లు పెంచుకుంటూ దేశ ప్రజల ఎదుగుదలను చంపేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి పెంచిన పెట్రోల్,డీజిల్ పై పెంచిన రేట్లను వెంటనే ఉపసంహరించుకొని పేద మధ్యతరగతి ప్రజలను అధిక రేట్ల భారం నుండి తప్పించవలసిందిగా కోరుతున్నామన్నారు.

# అమరావతి రాజధాని అభివృద్ధికి రైతులు సహకరించాలి



- **ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పిలుపు**

**అమరావతి, మే 25 (మనసులో మాట):**

పల్నాడు జిల్లా అమరావతి మండలం లేమల్లే గ్రామంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియపై పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రైతులు, స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. గ్రామాల్లో ఇప్పటికే సుమారు 50 శాతం ల్యాండ్ పూలింగ్ పూర్తయ్యిందని ఆయన తెలిపారు. మిగిలిన రైతులు కూడా స్వచ్ఛందంగా భూములు ఇచ్చి అమరావతి రాజధాని నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ వేగంగా పూర్తయితే అమరావతి రాజధాని అభివృద్ధి కూడా త్వరితగతిన జరుగుతుందని పేర్కొన్నారు.

రాజధాని అభివృద్ధితో ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు, మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని ఆయన వివరించారు. రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటూ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. సమావేశంలో స్థానిక నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రగతితోనే రాష్ట్రంలో వేగవంతమైన, సుస్థిరాభివృద్ధి : ప్రత్తిపాటి










- **-యడ్లపాడు స్పైసెస్ పార్క్, ఎం.ఎస్.ఎం.ఈ పార్కులను వేగంగా అభివృద్ధి చేస్తాం : ఎంపీ లావు**
- **-ప్రతి మండలంలో 4, 5 పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు కానున్నాయి : లావు**
- **-వాటి నిర్వహణ బాధ్యతలు స్వయం సహాయ సంఘాలకే అప్పగిస్తాం : లావు**

**యడ్లపాడు మే 25 మనసులో మాట:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎం.ఎస్.ఎం.ఈ పార్కుల ఏర్పాటులో నియోజకవర్గంలోనే తొలి ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ యడ్లపాడులో అందుబాటులోకి రావడం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వరమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన స్థానిక ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వర్చువల్ గా నిర్వహింపబడిన యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయవాడ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కళా వేదికలో జరిగిన ఎం.ఎస్.ఎం.ఈ గ్రోత్ సమ్మిట్ 2026లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడినుంచే నేరుగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుకానున్న పలు ఎం.ఎస్.ఎం.ఈ పార్కులకు శంకుస్థాపన చేశారు. సీఎం ప్రసంగం అనంతరం ఎమ్మెల్యే, ఎంపీలు కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

**చంద్రబాబు, లోకేశ్ లే మూల స్తంభాలు**

రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు కీలకంగా వ్యవహరిస్తున్నారని, ఏపీ పారిశ్రామిక ప్రగతికి వారిరువురూ మూలస్తంభాల్లా నిలిచారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతితోనే రాష్ట్రం వేగవంతమైన. సుస్థిర అభివృద్ధి సాధిస్తుందన్నారు. గత పాలకులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిని పతనావస్థకు చేర్చారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రాష్ట పారిశ్రామిక రంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. నూతన ఆలోచనలు..వేగవంతమైన అనుమతులు.. సరళతర పాలసీలతో పెట్టుబడిదారుల్ని విశేషంగా ఆకర్షించేలా ఏపీ ఇండస్ట్రియల్ పాలసీలను రూపొందించారన్నారు. నియోజకవర్గానికో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్, ఇంటికో పారిశ్రామిక వేత్త లక్ష్యసాధనలో ముఖ్యమంత్రి నేడు తొలి విజయం సాధించారని ప్రత్తిపాటి ప్రశంసించారు.

**ఉపాధి కల్పనలో స్థానిక యువతకే తొలి ప్రాధాన్యత.**

కొత్తగా ఏర్పాటు కానున్న యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్కు ద్వారా లభించే ఉపాధిలో స్థానిక యువతకే తొలిప ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అధికారుల్ని కోరారు. పార్క్ లో ఏర్పాటయ్యే పరిశ్రమల యాజమాన్యాలకు ఈ విషయం స్పష్టంగా తెలియచేయాలన్నారు. 2017లోనే ఈ పార్క్ ఏర్పాటుకు బీజం పడిందన్న ప్రత్తిపాటి. తాను మంత్రిగా ఉన్నప్పుడే భూ కేటాయింపులు పూర్తయ్యాయన్నారు. అటవీశాఖ, కేంద్ర ప్రభుత్వ అనుమతులు, క్లియరెన్సుల్లో జరిగిన జాప్యంతో పార్క్ ఏర్పాటుకు ఇంత సమయం పట్టిందన్నారు. యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ లో స్పేస్, డిఫెన్స్, ఫుడ్, ఆయుర్వేద విభాగాలకు చెందిన యూనిట్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. నిరుద్యోగ యువత ఉపాధికోసం ఎదురు చూడకుండా, తమలాంటి వారికే ఉపాధి కల్పించే ఆలోచన చేయాలని, ఈ తరహా పార్కుల్లో ప్రత్యేక యూనిట్ల ఏర్పాటుపై ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, బ్యాంకుల రుణాలతో మంచి పట్టుదల కలిగిన యువత తమ కలలను, లక్ష్యాలను సాకారం చేసుకోవచ్చన్నారు.

**విద్యాభ్యాసం ఒకెత్తు అయితే.. ఉద్యోగాలు పొందడం మరో ఎత్తు : ఎంపీ లావు**

తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించడానికి ఎంత కష్టపడతారో... వారికి సరైన ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం.. నాయకులు అంతే కష్టపడతారని, విద్యాభ్యాసం పూర్తిచేయడం ఒకెత్తు అయితే, ఉద్యోగాలు పొందడం మరో ఎత్తని నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు అభిప్రాయపడ్డారు. యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని, అది జరగాలంటే పరిశ్రమలు రావాలని, సరైన మౌలిక వసతులు, మంచి అనుకూల వాతావరణం ఉంటేనే ఇండస్ట్రీలు వస్తాయన్నారు. యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ లాంటివి నియోజకవర్గానికొకటి చొప్పున ఏర్పాటు కానున్నాయన్నారు. చిలకలూరిపేటలో ప్రధానంగా ఉన్న ఇండస్ట్రీ టెక్స్ టైల్స్ విభాగమని, జిన్నింగ్..స్పిన్నింగ్ విభాగాల ద్వారా దాదాపు రూ.5వేల కోట్ల వ్యాపారం జరుగుతోందన్నారు. దాదాపు 35 వేల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. ఈ వ్యాపారం ఒక్కటే సరిపోదనే యడ్లపాడులో గతంలో స్పైసెస్ పార్క్, ఇప్పుడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మంచి విశాలమైన, సౌకర్యవంతమైర రోడ్లు ఉండటం, ఈ పారిశ్రామిక పార్కుల వేగవంతమైన అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

**ప్రతి మండలంలో 4, 5 ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు.**

ఇటీవలే యడ్లపాడు మండలంలో మునగ క్లస్టర్ ఏర్పాటు చేశామని, అదే విధంగా రైతుల ఉత్పత్తులకు అనువైన 4, 5 ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ప్రతి మండలంలో ఏర్పాటు చేయబోతున్నట్టు ఎంపీ చెప్పారు. చిలకలూరిపేట పట్టణంలో కార్పెంటర్ క్లస్టర్ ఒకటి ఏర్పాటు చేయాలని కోరారని, దానిపై కూడా దృష్టి పెట్టినట్టు లావు తెలిపారు. ఈ క్లస్టర్ల నిర్వహణ బాధ్యతల్ని స్వయం సహాయ సంఘాల సభ్యులకే అప్పగిస్తామని స్పష్టంచేశారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఈ పార్కుల్లో తమ యూనిట్లు ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీ అగ్ని ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ప్రమోటర్ డా. ఏ.బి.యస్. శాస్త్రి, ఆర్డీవో బాల కృష్ణ, జిల్లా ఎం.ఎస్.ఎం.ఈ మేనేజర్ సురేష్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, కాకతీయ సేవ సమితి అధ్యక్షులు కుర్రా రత్తయ్య, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ మద్దినేని సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, శిలార్, భాస్కర్, ఎమ్మార్వో అనురాధ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## ఆర్ డి ఓ కార్యాలయంలో గ్రీవెన్స్ కు 6 అర్జీలు నమోదు

**రేపల్లె మే 25మనసులోమాట:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సమస్యల వేదిక గ్రీవెన్స్కు విశేష స్పందన లభిస్తుందని ఆర్డిఓ బి శ్రీదేవి అన్నారు సోమవారం ఆ మాటలు ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు వ్రాతపూర్వకంగా అర్జీలు తీసుకొని వస్తున్నారని తెలియజేశారు డివిజన్ స్థాయి అధికారులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఆర్డీవో కార్యాలయం గ్రీవెన్స్ కు హాజరవుతున్నారని తెలియజేశారు వచ్చిన అర్జీల వివరాలను తెలియజేస్తూ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరిగింది సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు 1. నిజాంపట్నం మండలం కల్లిపాలెం గ్రామ నివాసి అయిన చెరుకూరి అంజలీదేవి అనువారు వారి కుమారుడు అయిన చెరుకూరి నాద అరుణ్ కుమార్ కి



టెన్త్ క్లాస్ నందు మార్కులు తగ్గినవని రీవాల్యుయేషన్ చేయి చేయగా అవే మార్కులు వచ్చినవని మరల వారి కుమారుడు రాసిన ఎగ్జామ్ పేపర్ ను మరల రివల్యూషన్ చేయవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 2. చుండూరు మండలం ఆలపాడు గ్రామ నివాసి సేన చెన్నుపల్లి మోహన్ రావు అని వారి ఇంటిని వేసిన స్థలం సర్వే చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. రేపల్లె మున్సిపాలిటీ నుండి కర్ణ శివరామకృష్ణ అనువారు నిజాంపట్నం మండలం దిండి గ్రామం నందు గల ఖాతా నెంబర్ కు వారి ఆధార్ నెంబర్ లింకు కాబడినదని కావున సదరు వారి ఆధార్ నెంబర్ను డీ లింకు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4. రేపల్లె మండలం కామరాజు గడ్డ నార్త్ నివాసేన కొత్తపల్లి ఏకాంబరేశ్వర రావు అనువారు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నందు మరియు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ నందు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పనులు చేయబడిన వివరములు కోరుతూ ఒక అర్జీ 5. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామ నివాసి అయిన సజ్జ అన్నపూర్ణమ్మ అనువారు వారి భూమి ప్రక్కన గల డొంక ఆక్రమణకు గురికాబడినదని సదురు ఆక్రమణలను తొలగించవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 6. రేపల్లె మున్సిపాలిటీ నుండి నల్లూరి ఆనంద నాగమణి అనువారు రేపల్లె మండలం విశ్వేశ్వర గ్రామం నందు తన భూమి తగ్గినదని కావున తన భూమిని కొలిచి ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ మొత్తం ఆరు అర్జీలు వచ్చినవనిఅన్నారు ఈ అర్జీలను పరిశీలన చేసి ఆయా శాఖలకు పంపి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ తెలియజేశారు.

---

## మంత్రి లోకేష్ ని కలిసిన డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్



**గురజాల, మే 25: (మనసులో మాట ):**

తేదేపా సీనియర్ నేత, చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ ఆయనతో పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించడం జరిగింది అని చెప్పారు.యువత, అభివృద్ధి, ప్రజాసేవ పట్ల ఆయన చూపుతున్న దృక్పథం ఎంతో ప్రేరణనిచ్చింది అని ఆయన తెలియచేసారు.